## అధ్యాయము 3

# హితబోధ

## పౌలు మరియు తన జతపనివారి కొరకు ప్రార్థనా విన్నపము

## (3:1, 2)

**[1]తుదకు సహోదరులారా, మీలో జరుగుచున్న ప్రకారము ప్రభువువాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును, [2]మేము మూర్ఖులైన దుష్ట మనుష్యుల చేతిలోనుండి తప్పింపబడు నిమిత్తమును, మాకొరకు ప్రార్థించుడి; విశ్వాసము అందరికి లేదు.**

**వచనము 1.** వారి కొరకు ప్రార్థించి (2:16, 17), పౌలు థెస్సలొనీకయులను తనకొరకు మరియు తన జతపనివారి కొరకు ప్రార్థించమని అడుగుచున్నాడు. **తుదకు** అను పదము పౌలు చెప్పాలనుకుంటున్న విషయమును ముగింపుకు తెస్తున్నాడని మరియు విడిచిపెట్టబడిన విషయాలను గుర్తుచేస్తున్నాడని సూచిస్తుంది (1 థెస్స. 4:1తో పోల్చండి). (**సహోదరులారా** అను పదము యొక్క వాడుకను గూర్చి, 2:13 యొక్క వివరణను చూడండి.)

ఆయన దీనిని కోరిన అనేక తరుణముల నుండి చూస్తే (1 థెస్స. 5:25; కొలస్సీ. 4:3; ఎఫెసీ. 6:19; రోమా. 15:30), పౌలు కూడా క్రైస్తవుల ప్రార్థనలు కూడా ప్రభావవంతమని భావించి ఉండవచ్చు (యాకోబు 5:16తో పోల్చండి). వారి ప్రార్థనల లక్ష్యము **ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించుట,** లేదా ప్రసంగించబడి విస్తృతముగా అంగీకరించబడి వారి సంఖ్య ఎప్పటికీ పెరుగుతూ ఉండాలి (కీర్తనలు 147:15). అది "శీఘ్రముగా వ్యాపించాలి" అని మాత్రమే ప్రార్థించుట గాక, అది థెస్సలొనీకయులలో **జరుగుచున్న ప్రకారము**, **మహిమ పరచబడాలి** అని కూడా అడుగుచున్నాడు. వారు దానిని ముఖ్యమైనదిగా తీసుకొని మరియు దానిని దేవుని వాక్యముగా అంగీకరించుట ద్వారా సువార్తను "మహిమపరిచిరి" (1 థెస్స. 1:6; 2:13). సువార్తను అంగీకరించినప్పుడు మాత్రమే, లేదా "మహిమపరచబడినప్పుడు" అది "రక్షణ కలుగజేయుటకు దేవుని యొక్క మహా శక్తి" అవుతుంది (రోమా. 1:16).

**వచనము 2.** పౌలు థెస్సలొనీకయులను ప్రార్థించమని కోరిన రెండవ విషయం తనను గూర్చి దేవుని శక్తి ద్వారా **మూర్ఖులైన దుష్టమనుష్యుల చేతిలోనుండి** తాను

**తప్పించబడు** నిమిత్తము. అక్షరాల గ్రీకులో చదివితే, "దుర్మార్గులు మరియు దుష్టుల నుండి." మరొక విధముగా, అతడు బహుశా ప్రయాణములో ఎదుర్కొంటున్న సాధారణ ప్రమాదాలను గూర్చి సూచించుటలేదు, కానీ అతడు ఎదుర్కొన్న ఒక నిర్దిష్ట ప్రమాదము బహుశా యూదులనుండి (అపొ. 18:12-21; 1 థెస్స. 2:14-16 చూడండి). "మూర్ఖత్వము" అను పదము ἄτοπος (*atopos*) అను గ్రీకు పదము నుండి వచ్చినది. KJV దానిని "అనవసరమైన" అని అనువదించింది, కానీ ఇది "అక్రమమైన, మరియు అన్యాయమును" సూచిస్తుంది. వారు "దుష్టులు" లేదా అనైతికమైనవారు అని కూడా వివరించడమైనది, ఇది πονηρός (*ponēros*) అను గ్రీకు పదము నుండి వెలువడినది. వీరు "మూర్ఖత్వము, క్రూరమైన . . . దారుణమైన ప్రవర్తన గల మనుష్యులు," మరియు "ఆ వ్యాసములో అపొస్తలుని మనస్సులో ఒక ప్రత్యేకమైన తరగతికి చెందిన వారిని కలిగి ఉన్నాడు . . . బహుశా యూదులు"[1] అని C. F. Hogg సూచించాడు.

పౌలు ఆపై తన బోధను కొందరు మనుష్యులు తన బోధను నిశ్చయతతో ఎందుకు వ్యతిరేకించారో వివరించాడు, **విశ్వాసము అందరికి లేదు.** Henry Alford చెప్పినట్లుగా, ఈ మాటను ఇలా చెప్పవచ్చు, "మనుష్యులందరికి (క్రైస్తవులు) విశ్వాసము చెందినదికాదు."[2] పౌలు "విశ్వాసము" క్రైస్తవ బోధల యొక్క భాగమునకు సూచనగా ఉపయోగించెను (రోమా. 1:5తో పోల్చండి). దీని సందేశము మనుష్యులకందరికీ గురిపెట్టబడెను (తీతుకు 2:11), కానీ మనుష్యులందరూ దానిని అంగీకరించరు (2 తిమోతి 3:8, 9). మనుష్యుడు సువార్తను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు స్వాతంత్ర్యము కలిగి యున్నాడు. "ఆశగల"వాడు మాత్రమే (ప్రకటన 22:17) "విశ్వాసమును" హత్తుకొనును. ఇతరులు దానిని తిరస్కరిస్తారు మరియు వ్యతిరేకిస్తారు. దీనిని ఇది వ్యతిరేకించిన వారి యొక్క చెడు పన్నాగముల నుండి తప్పించబడాలని కోరుకున్నాడు.

## ప్రభువు నందు మరియు థెస్సలొనీకయుల యందు నమ్మకపు ప్రకటన (3:3-5)

**3అయితే ప్రభువు నమ్మదగినవాడు; ఆయన మిమ్మును స్థిరపరచి దుష్టత్వమునుండి కాపాడును. 4మేము మీకు ఆజ్ఞాపించువాటిని మీరు చేయుచున్నారనియు, ఇక చేయుదురనియు ప్రభువునందు మిమ్మునుగూర్చి నమ్మకము కలిగి యున్నాము. 5దేవునియందలి ప్రేమయు క్రీస్తు చూపిన ఓర్పును మీకు కలుగునట్లు ప్రభువు మీ హృదయములను ప్రేరేపించును గాక.**

**వచనము 3.** పౌలు చెడ్డవారు మరియు "దుష్టమనుష్యులను" గూర్చి (వ. 2) మరియు దేవుని సేవకులను వ్యతిరేకించుటకు వారికి గల అధికారాలను గూర్చి

ధ్యానించుచూ, అతడు **ప్రభువు** దుష్ట మనుష్యులు మరియు వారి నాయకుడు, సాతాను కంటే శక్తివంతుడు అని గుర్తుచేసాడు. ఇంకా, ప్రభువు శక్తివంతమైన వాడు మాత్రమే కాదు; ఆయన **నమ్మదగినవాడు** కూడా. అనగా, ఆయన తన వాగ్దానములకు నమ్మదగిన వంటివాడు. మనుష్యులు ఒకపేళ వారు చేసిన వాగ్దానములను నేరవేర్చలేరు, కానీ దేవుడు ఎల్లప్పుడు నెరవేర్చువాడు (1 కొరింథీ. 1:9; 2 కొరింథీ. 1:18; 1 థెస్స. 5:24).

"'విశ్వాసము మరియు 'నమ్మకత్వము'ల మధ్య పద ప్రయోగం ఉంది"[3] అని I. Howard Marshall తెలిపాడు. 2వ వచనం చివరి భాగములో, పౌలు అందరికీ "విశ్వాసము" πίστις (*pistis*) లేదు అను వాస్తవాన్ని గూర్చి తెలిపాడు, మరియు అతడు "నమ్మకమైన" πιστός (*pistos*) అను పదముతో 3వ వచనం ప్రారంబించాడు. పౌలు తరచుగా పోలిక గల దానిని చెప్పాడు (1 థెస్స. 5:24).

అయితే, ఆయన "నమ్మదగినవాడు" గనుక ఆయన థెస్సలొనీకయులను కాపాడును. 1 మరియు 2 వచనాల యొక్క ప్రార్థన పౌలు నిమిత్తము గనుక, ప్రభువు అతనిని కాపాడుతాడు అని చెప్పుచున్నాడని మనము అనుకొనవచ్చు, కానీ దానికి బదులుగా, థెస్సలొనీకయుల ఆధ్యాత్మిక శ్రేయస్సు కొరకు తన అమితమైన ఆందోళన వారికి దేవుడు ఎలా సహాయము చేయగలడు అను మాటను చెప్పుటకు పురికొల్పింది. విశేషంగా, ఈ "నమ్మకమైన" ప్రభువు వారిని **బలపరచును.** στηρίζω (*stērizō*) అను గ్రీకు పదము ఇక్కడ ఉపయోగించెను, "స్థాపించుట, దృఢపరచుట, అడ్డుగోడ ఉంచుట, ఒక ఆధారము" అని దాని అర్థము. మొత్తం ఆలోచన ఏమిటంటే అధికమైన ఒత్తిడి ఉన్నప్పుడు ఏదైనా పడిపోకుండా అడ్డుగోడగా ఏదైనా ఉంచటం, వరద సమయంలో ఇసుకబస్తాలను అడ్డుగా పెట్టడం వంటిది. యేసు తన శిష్యుల"తో" "యుగ సమాప్తి వరకు" ఉంటానని వాగ్దానం చేసాడు (మత్తయి 28:20), మరియు ఆయన, అనగా, యేసు, "నమ్మదగినవాడు" ఆ వాగ్దానమును నెరవేర్చుటకు వారిని బలపరుస్తూ విజయకరముగా ఉండుటకు వారికి సహాయం చేయును.

పౌలు చెప్పిన మరోమాట ఏంటంటే "నమ్మకమైన" దేవుడు థెస్సలొనీకయులను **కాపాడువాడు** లేదా "స్థిరపరచువాడు" (RSV). 1 పేతురు 1:5లో క్రైస్తవులు "విశ్వాసముద్వార" "దేవుని శక్తి చేతనే కాపాడబడువారు" (NIV) అని పేతురు చెప్పాడు, మరియు 1 కొరింథీ. 10:13లో దేవుడు "[మనం] సహింపగలిగినంతకంటే ఎక్కువగా ఆయన మిమ్మును శోధించబడనియ్యడు" (NIV) అని పౌలు స్పష్టపరచాడు. శోధనను ఎదుర్కొనగలిగే ప్రతియొక్కరి శక్తిని దేవుడు యెరిగియున్నాడని మరియు మనలను "కాపాడుటకు" ప్రతిరోజు వారితో ఉండి మనకంటే బలంగానున్న శోధనలను రానీయకుండా చూస్తాడని ఈ సత్యం తెలియజేస్తుంది. దేవుడు బలమైన శోధనలనుండి మనలను "కాపాడతాడు" మరియు శక్తివంతంగా లేని శోధనలను ఎదుర్కొనుటకు మనలను "బలపరుస్తాడు."

ఈ శోధనలకు మూలం ఎవరు లేదా ఏంటి? అది **దుష్టుడు** అని పౌలు చెప్పాడు.

πονηρός (*ponēros*) అను గ్రీకు పదం "దుష్టత్వం నుండి" లేదా "దుష్టుడు నుండి" అని అనువదించవచ్చు. తరువాతది (దుష్టుని నుండి) ఇతర పౌలు వ్రాతల వలె ఉంది (2 థెస్స. 2; ఎఫెసీ. 6:16). దుష్టుడు, నిజానికి, సాతాను.

**వచనము 4.** వచనము 3లో, ప్రభువు నందు **నమ్మకమును** పౌలు కనుపరచాడు. థెస్సలొనీకయులు అప్పగించిన వాటిని చేస్తారని "నమ్మకమును," లేదా "నిశ్చయతను"ఆయన ఇక్కడ కూడా కనుపరచెను. దీనిలో వారి పని దేవునికి మరియు ఆయన వాక్కుకు విధేయత చూపుట (హెబ్రీ. 5:9). ఈ సందర్భంలో, మనుష్యులకు దేవుని మాట ప్రేరేపణపొందిన పౌలు ద్వార ఇవ్వబడింది (1 కొరింథీ. 14:37). అందుచేత, వారికి ఆజ్ఞాపించబడింది వారు చెయ్యాల్సిందిగా చెప్పబడింది. పౌలు చెప్పినట్లుగా, **మేము ఆజ్ఞాపించినవాటిని** చెయ్యాలి.

"నమ్మకం" అను మాట గ్రీకు పదమైన πεποίθαμεν (*pepoithamen*) నుండి వస్తుంది. అది "*peithō* యొక్క రెండవ స్థిర సూచికము, పురికొల్పుట, ఈ కాలంలో ఆకర్మకము, మనం భరోసా అను స్థితిలో ఉన్నాము."[4] అనగా, పౌలు నిశ్చయత గలవాడై థెస్సలొనీకయులు తన ఆజ్ఞలను పాటిస్తారని పురికొల్పబడ్డాడు. ఆయన ఆజ్ఞాపించిన వారు చేస్తున్నారు (మరియు భవిష్యత్తులో) చేస్తుంటారు అను ఆయన నిశ్చయత వారు నిజముగా మారారు అను నమ్మకము మీద ఆధారపడియుంది (1 థెస్స. 1:1). మరొకసారి, ఆయన సహోదరులను మెచ్చుకొనుచున్నాడు.

**ప్రభువునందు** వారు సరియైనదే చేస్తారను పౌలు యొక్క నమ్మకం ఎందుకంటే దేవుని నమ్మకపు దృష్టి నుండి ఆయన సహోదరులను ఆయన చూసాడు. మనం క్రీస్తు ఆజ్ఞలను అంగీకరించినప్పుడు మరియు ఆయనలోకి బాప్తిస్మము పొందినప్పుడు, మనం ఇతర ప్రజలను గూర్చి వేరుగా ఆలోచించడం మొదలుపెడతాము, ఇతరులలో ఎక్కువ నమ్మకం ఉంచుతాము ఎందుకంటే వారి ద్వార దేవుడు ఏమి చేస్తాడోనని.

అయితే, ఆయన వారికి ఇవ్వబోయే ఆజ్ఞకు సంబంధించి వారి క్రైస్తవ బోధను తరచు కొనసాగించాలని చెప్పుటకు ఈ వచనము థెస్సలొనీకయ సహోదరులకు పరోక్షంగా ఆజ్ఞ ఇస్తుంది (వ. 6). వాస్తవానికి, "ఆజ్ఞ"కు అదే గ్రీకు పదం παραγγέλλω (*parangellō*), వచనాలు 6, 10, మరియు 12లో ఉపయోగించబడింది.

**వచనము 5.** ఈ వచనంలో, పౌలు చిన్న ప్రార్ధనను చేసాడు ఏమనంటే **ప్రభువు** థెస్సలొనీకయుల **హృదయాలను** దేవునియందలి ప్రేమలో **ప్రేరేపించును** లేదా "సరియైనవిగా చేయును." "హృదయము"నకు గ్రీకు పదమైన καρδία (*kardia*) లోపల ఉన్నటువంటి జీవితాలోచనలు, ఇష్టాలు, మరియు ఉద్రేకాలను అన్నింటిని సూచిస్తుంది. ఈ మార్గం **దేవునియందలి ప్రేమలోనికి** నడుపుతుంది. ఇక్కడ "ప్రేమ" అనేది మనపట్ల దేవుని ప్రేమను లేదా దేవుని పట్ల మన ప్రేమను సూచిస్తుంది. ఈ మార్గము మనలను **క్రీస్తు చూపిన ఓర్పులోనికి** నడిపిస్తుంది, అంటే ప్రతికూల పరిస్థితుల్లో మరియు మరణ పరిస్థితిలో కూడా క్రీస్తు తన జీవితంలో చూపిన ఓర్పును

తెలియజేస్తుంది.

John Stott, ఈ వచనములోని "దేవుని ప్రేమను" గూర్చి మాట్లాడుతూ రెండు షష్ఠిలను గుణాత్మకముగా పరిగణించడం ఉత్తమం అని నమ్మాడు. "దేవునియందలి ప్రేమయు మరియు క్రీస్తు చూపిన ఓర్పులోనికి ప్రభువు థెస్సలొనీకయులను నడిపించునట్లు పౌలు ప్రార్థించాడని ఆయన చెప్పాడు. అప్పుడు వారు వారి ప్రేమను మరియు విధేయతలో ఓర్పును చూపిస్తారని సందర్భం తెలియజేస్తుంది."[5]

ప్రాముఖ్యంగా, కష్టాలలో మరియు హింసలలో కూడా క్రైస్తవులుగా తరచు ఓర్పునొందుటకు ప్రేరేపింపబడువరకు వారు దేవుని ప్రేమను ధ్యానించునట్లు పౌలు ప్రార్థించాడు.

## అక్రమంగానున్న సభ్యులను గూర్చి మాట్లాడుటకు ఆజ్ఞలు (3:6-15)

**6సహోదరులారా, మావలన పొందిన బోధ ప్రకారముకాక అక్రమముగా నడుచుకొను ప్రతిసహోదరుని యొద్దనుండి తొలగిపోవలెనని మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట మీకు ఆజ్ఞాపించుచున్నాను. 7ఏలాగు మమ్మును పోలి నడుచుకొనవలెనో మీకే తెలియును. మేము మీ మధ్యను నడుచుకొనలేదు; 8ఎవనియొద్దను ఉచితముగా ఆహారము పుచ్చుకొనలేదు; మేము మీలో ఎవనికిని భారముగా ఉండకూడదని ప్రయాసముతోను కష్టముతోను రాత్రింబగళ్లు పని చేయుచు జీవనము చేసితిమి. 9మీరు మమ్మును పోలి నడుచుకొనవలెనని మమ్మును మేము మాదిరిగా కనుపరచుకొనుటకే యీలాగు చేసితిమి గాని, మాకు అధికారములేదని చేయలేదు. 10మరియు మేము మీయొద్ద ఉన్నప్పుడు - ఎవడైనను పనిచేయనొల్లనియెడల వాడు భోజనము చేయకూడదని మీకు ఆజ్ఞాపించితిమి గదా. 11మీలో కొందరు ఏ పనియు చేయక పరుల జోలికి పోవుచు, అక్రమముగా నడుచుకొనుచున్నారని వినుచున్నాను. 12అట్టివారు నెమ్మదిగా పని చేయుచు, సొంతముగా సంపాదించుకొనిన ఆహారము భుజింపవలెనని మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట వారిని అజ్ఞాపూర్వకముగా హెచ్చరించుచున్నాము. 13సహోదరులారా, మీరైతే మేలుచేయుటలో విసుకవద్దు. 14ఈ పత్రిక మూలముగా మేము చెప్పిన మాటకు ఎవడైనను లోబడని యెడల అతనిని కనిపెట్టి, అతడు సిగ్గుపడు నిమిత్తము అతనితో సాంగత్యము చేయకుడి. 15అయినను అతనిని శత్రువునిగా భావింపక సహోదరునిగా భావించి బుద్ధి చెప్పుడి.**

**వచనము 6. మేము మీకు ఆజ్ఞాపించుచున్నాము**, అని పౌలు చెప్పాడు, ఎందుకంటే వారు విధేయత చూపుతారని ఆయన చెప్పిన విధంగానే ఆయన నమ్మాడు. అందుచేత ఆయన ఈ "ఆజ్ఞను" లేదా అధికార క్రమమును ఇచ్చెను. పౌలే ఆ ఆజ్ఞను జారీ చేసాడు, కానీ ఆజ్ఞను **ప్రభువైన యేసు క్రీస్తు పేరట**, ఆయన చేత

అధీకృతమైనదిగా ఇచ్చాడు. పౌలు ఆయన దూతవలె మాట్లాడెను (1 థెస్స. 2:4-6). ఈ ఆజ్ఞను తిరస్కరించడం క్రీస్తును తిరస్కరించడమే. ఈ ఆజ్ఞ కేవలం నాయకులకు మాత్రమే ఇవ్వబడలేదు, కానీ సంఘములో నున్న ప్రతి సహోదరునికి కూడా ఇవ్వబడింది. పౌలు ఆజ్ఞాపించిన దానిని ప్రతిఒక్కరూ చేయాలి. ఆయన ఆజ్ఞ ఏంటంటే కొంతమంది ప్రజల నుండి **తొలగిపోవడం.** KJVలో "నుండి నిన్నునీవు దూరముగా ఉంచుకో" అని ఉంటుంది. ఆలోచన ఏంటంటే సాంఘీక సంబంధమును లేదా సహవాసమును తప్పించుకోవడం.

ఏ ప్రజలను దూరముగా ఉంచాలి? **అక్రమముగా నడుచుకొను ప్రతిసహోదరుని యొద్దనుండి** అని పౌలు చెప్పాడు. KJVలో "అక్రమముగా నడుచుకొనే ప్రతి వ్యక్తి" అని ఉంది. గ్రీకు పదమైన ἀτάκτως (*ataktōs*), నుండి KJV "అక్రమము" అని అనువదిస్తుంది మరియు NIV "సోమరి" అని అనువదిస్తుంది "సోమరి"కి సాధారణ అర్థం "అక్రమము," కానీ ఈ వచనములో "ఉచితముగా పొందుకోవడం" లేదా పని చేయకుండా ఇతరుల వద్ద పొందుకోవడం" అను అర్థం ఇస్తుంది.[6] ఇక్కడ ఉపయోగించబడిన పదము ప్రకారం, ఇది సైనిక పదం, పదవులకు వెలుపల ఉండేది అని A. T. Robertson చెప్పాడు.[7]

థెస్సలొనీకయలో నున్న సమస్య విషయంలో, సందర్భం తెలియజేసిన విధంగా, ప్రత్యేక అక్రమము ఏంటంటే సోమరితనం. సోమరితనంలో జీవించడమంటే **బోధ** [సంప్రదాయ] **ప్రకారము** జీవించడాన్ని తిరస్కరించడం. "సంప్రదాయమునకు" బదులుగా David J. Williamsలో "బోధలు" అని ఉంది.[8] పౌలు ఏ "బోధను" లేదా సంప్రదాయమును గూర్చి మాట్లాడెను? అది థెస్సలొనీకయులు పౌలు నుండి **పొందినది**, అంటే ఆయన వారితో ఉండగా వారికి ఏమి చెప్పెనో మరియు ఆయన యొక్క మొదటి పత్రికలో వారికి ఏమి ధృవీకరించాడో (2:10పై వివరణను చూడండి; 1 థెస్స. 4:11, 12; 5:12-14 కూడా చూడండి).

సోమరితనం అనేది బహుశా క్రీస్తు తిరిగి వచ్చాడనే తప్పుడు ఆలోచన ద్వార కలిగెను (2:2). అయితే, నమ్మకమైన సహోదరులు దీనితో ఉండకూడదు. ఈ గౌరవంగా ప్రవర్తించని వారిని సరి చేయుటకు సంఘముగా వారు ప్రవర్తించాలి. పైన చెప్పబడిన విధంగానే, అలా ప్రవర్తించిన వారి నుండి "తొలగిపోవుటవలన" లేదా దూరంగా ఉండుటవలన అది సరి చేయబడాలి. "తొలగిపోవడం" గూర్చి వచనములు 14 మరియు 15లో మరెక్కువగా చర్చించబడుతుంది.

**వచనము 7. ఎలాగు మమ్మును పోలి నడుచుకొనవలెనో** పౌలు చేత లేక ఇతరుల చేత గుర్తు చేయబడకుండా **మీకే తెలియును** అని పౌలు చెప్పాడు. "తప్పక" అనేది బహు బలమైన పదం మరియు "ఖచ్చితంగా" అని కూడా అనువదించవచ్చు. "పోలి" అంటే పౌలును పోలి, మరియు అది అనుసరించాలి ఎందుకంటే ఆయన క్రీస్తును పోలి నడుచుకొన్నాడు (1 కొరింథీ. 11:1). మారుమనస్సు పొందిన ఆయన ప్రజలకు మనస్సాక్షిని ఆధారము చేసికొని ఆయనను పోలి నడచుకోవాలి అని చెప్పాలి (1 థెస్స.

1:6; ఫిలిప్పీ. 4:9). మనం నడుచుకొనగలమా తద్వారా ఇది మనకు సాధ్యమౌతుంది?

ఈరోజు, అనేక క్రైస్తవులు చూడడానికి మరియు అనుసరించడానికి, జీవనాన్ని గడపడానికి మాత్రమే కాదు ఆత్మీయ పనులకు ప్రత్యేక ప్రాముఖ్యత ఇవ్వడానికి మంచి "నమూనాలు" అవసరం. పౌలు వలె తీరిక లేక, మరియు తీవ్రమైన విషయాలలో నిమగ్నమైన తీరిక లేకుండా ఉన్న ప్రజలమా మనం? లేదా మన అత్యధిక సమయమును "ఆటలలో గడుపుటకు" ప్రయత్నిస్తున్నామా? వాస్తవానికి, పౌలు మనసులో నున్న ప్రధాన విషయం ఏంటంటే, జీవనం గడపడానికి పని చేయడం. ఈ వచనములో, ఆయన ఉదాహరణ సోమరితనమునకు వ్యతిరేకంగా ఉందని పౌలు చెప్పాడు, మరియు వచనము 10లో ఆయన బోధ కూడా వాటికి వ్యతిరేకంగా ఉందని ఆయన జ్ఞాపకం చేసాడు.

థెస్సలొనీకయలో పౌలు ఉదాహరణ ప్రకారంగా, ఆయన **అక్రమముగా నడుచుకొనలేదు** (క్రమము లేకుండా"; KJV); బదులుగా, ఇతరులు చేసినన్ని గంటలు ఆయన పని చేసాడు. "అక్రమముగా" అనే పదము ἠτακτήσαμεν (*ētaktēsamen*) అను గ్రీకు పదం నుండి వచ్చినది, మరియు ఇది పాత క్రియయైన సైనికుల పదవికి వెలుపల ఉండడం అను అర్థం గల *atakteō*కు మొదటి తద్ధర్మకా క్రియాశీల (first aorist active indicative) పదము (వచనము 6లో ఉపయోగించబడిన అదే పదం యొక్క రూపం).[9] పౌలు జీవించు పద్ధతి ఆయన సరి చేసే సహోదరుల వలె "క్రమము లేనిది కాదు" లేదా "న్యాయవిరుద్ధమైనది" కాదు.

**వచనము 8. ఎవనియొద్దను ఉచితముగా ఆహారము పుచ్చుకొనలేదు.** ఆయన మరియు ఆయన సహచరులు పని చేసి జీవనము చేసితిమని పౌలు చెప్పాడు. "ఆహారము" (bread) అంటే సాధారణంగా ఆహారమును వివరించుటకు హెబ్రీ పదము (మత్తయి 6:11 పోల్చి చూడుము). ఆహారము అను పదము యొక్క ఉపయోగమును Leon Morris ముందుకు వివరించాడు:

> "ఆహారమును తినడం" అంటే స్పష్టంగా సెమిటిజం (Semitism). అంటే "ఆహారం పొందుకోవడం" మాత్రమే కాదు లేదా "భోజనం," కానీ బదులుగా జీవనం పొందుకొనుటను (cf. ఆది. 8:19, ఆమోసు 7:12 మొదలగునవి). ఆయన ఆతిథ్యమును ఎప్పుడును అంగీకరించలేదని కాదు పౌలు అర్థం, కానీ జీవనోపాధి కొరకు ఎవరిపైన ఆధారపడలేదని దీని అర్థం.[10]

అడుక్కొనుట కంటే, **రాత్రింబగళ్లు కష్టపడి పనిచేసానని** పౌలు చెప్పాడు (1 థెస్స. 2:9ను; అపొ. 20:34తో పోల్చండి). బహుశా ఇక్కడ సూచింపబడిన పని "డేరాలు కుట్టుకొనుట" (అపొ. 18:3 చూడండి). డేరాలు కుట్టుకొనుటకు మరియు ప్రసంగించుటకు సరిపడ సమయం దొరుకుటకు ఆయన ఎక్కువ గంటలు పని చేయాలి. ఆయన జీవనోపాధి **కష్టపడడం మరియు ప్రయాసపడడం**, తద్వారా పౌలు మరియు ఆయన సహచరులు **ఎవనికిని భారముగా** ఉండరు. "కష్టం" అను పదం

κόπος (*kopos*), నుండి అనువదించబడింది, ఇది అలసటను తెచ్చే కష్టపడుటను సూచిస్తుంది. వారికి అదనంగా వారు సహాయం చేయాలని పౌలు కోరుకొనలేదు.

**వచనము 9.** పౌలు బోధించుటకు పూర్తి సమయము తీసుకొనునట్లు ఆర్థిక సహాయము పొందే **అధికారము లేక కాదు**, అయితే పౌలు తన జీవనోపాది కొరకు పని చేశాడు. "ἐξουσία (*exousia*), అను పదము 'సరియైన'దిగ అనువదించబడింది అని Hogg చెప్పాడు, మొదట ఏదైనా చేసే స్వతంత్రం, మరియు అది చేసే అధికారము."[11] ఆత్మీయ కార్యాలకు పూర్తి సమయమును వెచ్చించేందుకు మరియు ఆయన సహాయం కొరకు సంఘమును అడిగే "అధికారం" ఉండడాన్ని ఆయన స్పష్టపరచుకోవాలనుకొన్నాడు. వేరే సందర్భంలో ఆయన అది చేసాడు (2 కొరింథీ. 11:8; ఫిలిప్పీ. 4:16), మరియు మరోచోట కూడా ఈ అధికారమును గట్టిగా సమర్థించాడు (1 కొరింథీ. 9:1-14). అయితే, సువార్తను అవరోధించుట కంటే ఈ అధికారమును విడిచిపెట్టుట ఉత్తమమని పౌలు కొన్నిసార్లు అనుకొన్నాడు (1 కొరింథీ. 9:12-15). కొరింథులో మరియు థెస్సలొనీకయలో ఆయన దీనిని విడిచిపెట్టాడు.

పౌలు తనను **పోలి నడచుకొనుటకు . . .** [వారికి] **మాదిరిగా కనుపరచుకొనుటకే** తన అధికారమును చూపలేదు. ఆచరణాత్మకంగా ఆలోచిస్తే, "మాదిరి" ("ఉదాహరణ"; RSV) అను పదం అంటే ఒక వ్యక్తిని మరొకరు చూసి మరియు క్రీస్తు నియమాలు అవలంబించుటను చూచుట. వాస్తవానికి, ఆయన లోపం లేని మాదిరి అని చెప్పడం లేదు, కాబట్టి ఆయన విన్నపం ఏంటంటే ఆయన "క్రీస్తును పోలి నడుచుకొనునట్లు" ఇతరులు ఆయనను పోలి నడచుకోవాలి (1 కొరింథీ. 11:1; NIV). పౌలు "మాదిరిగా" ఉండుటకు ప్రయత్నించాడు, మరియు థెస్సలొనీకయులు ఆయనను "అనుసరించడం" లేదా "అనుకరించడం" ఆయన నిరీక్షణ (RSV). ఆయన "రాత్రింబగళ్లు" పని చేయడం చూస్తారు మరియు అదే విధంగా వారు కూడా చేస్తారు. ఆయన థెస్సలొనీకయలో ఉండగా, ఇతరులు పని చేస్తుండగా ఆయన కూర్చొనియుండడం, విశ్రాంతి తీసుకోవడం ఇలాటివేవీ చేయలేదు. మంచి మాదిరిగా ఉండుటకు ఆయన "అదనపు మైలు" (ఎక్కువగా పనిచేసాడు) నడచాడు. వాస్తవానికి, పరిపక్వము చెందిన క్రైస్తవుడు సోమరిగా ఉండకూడదు, ఆయన పనిని మరొకరు చేస్తారని కూర్చొని ఎదురుచూడకూడదు. బదులుగా, ఆయన తన సొంత ఆర్థిక సహాయం కొరకు అవసరమైతే రాత్రులు కూడా పనిచేస్తాడు, మరియు వస్తురూపేణ మరియు ఆత్మీయంగా వారికి సహాయం కూడా చేస్తాడు (ఎఫెసీ. 4:28; గలతీ. 6:1)

**వచనము 10. మరియు మేము మీయొద్ద ఉన్నప్పుడు - ఈ ఆజ్ఞను మీకు ఇచ్చితిమి . . .** అని పౌలు సహోదరులకు జ్ఞాపకం చేసాడు చాలా నెలల క్రితం ఆయన వారితో ఉండి సంఘమును స్థాపించేటప్పుడు సోమరులుగా తిరిగే వారిని గూర్చి మాట్లాడాడు. "ఆజ్ఞ . . . ఇచ్చుట" యొక్క క్రియా రూపం అసంపూర్ణ కాలం (imperfect) (παραγγέλλω, *parangellō*, నుండి παρηγγέλλομεν, *parēngellomen*, "ఆజ్ఞాపించుట"), మరియు ఇది మరలా మరలా ఇచ్చిన ఆజ్ఞను

సూచిస్తుంది, మరియు పౌలు అక్కడ ఉన్నప్పుడు కూడా ఎదురైన ఒక కష్టమైన సమస్యను గుర్తిస్తుంది. బహుశా ఈ వ్యాఖ్యలు కొంతమంది యొక్క సోమరితనముకు ప్రభువు రాకడ కారణమని చెప్పుకొనుటను సూచిస్తుంది (1 థెస్స. 4:11లో దీనిపై ఆయన హెచ్చరికలను చూడండి).

పౌలు మాట్లాడిన "ఆజ్ఞ" సోమరి వ్యక్తికి **పనిచేయ నొల్లని వాడు . . . భోజనము చేయకూడదు** అని చెప్పి ప్రభావితం చేయడం. ఇతరులు చేత ఆ వ్యక్తికి భోజనము అందించబడకూడదు, కానీ ఆకలిగానే వదలివేయాలి. బహుశా ఆ సమాజంలో ఇది సహజమైన నియమమే, కానీ అది వాక్యముపై ఆధారపడి ఉంది (ఆది. 3:19తో పోల్చండి). Hogg చెప్పాడు, "ఈ విధంగానే బోధకులకు [rabbis] సారూప్య పదాలు లేకపోయినా, ఒక నానుడి ఉంది; బహుశా ఇది ఆది. 3:19 నుండి తీసివేసినదిగా ఉంది. సోమరితనమును ప్రోత్సహించి మరియు దానిని పొందుకొన్న వారిని పాడుచేసే తప్పుడు స్వచ్ఛంద సేవను పౌలు తిరస్కరించాడు."[12]

వాస్తవానికి, ఈ నియమము పని చేయడానికి ఇష్టపడి అనారోగ్య కారణంగా లేక పని దొరకక చేయనివారి గూర్చి కాదు సూచించేది (ఎఫెసీ. 4:28; గలతీ. 6:10). అయితే, సోమరితనం గురించి పౌలు మాట్లాడుతూ ఇది చెర్చించవలసిన తీవ్రమైన విషయం అని చెప్పాడు.

పౌలు మరియు ఆయన అనుచరులు థెస్సలొనీకయలో ఉండగా అలాటి సభ్యులను పని చేయమని తరచు ఆజ్ఞాపించారు. తదుపరి, పౌలు అదే వ్రాసాడు (1 థెస్స. 4:11). ఇప్పుడు, సమస్యను చర్చించాలని పౌలు ఆజ్ఞాపిస్తున్నాడు, మరియు ఈ ఆజ్ఞకు తరచు విధేయత చూపని వారు సహవాసము వెలుపల ఉంచబడతారని చెప్పాడు (వ. 14). అయితే, సాంగత్యము చేయకుడని వారితో చెప్పేముందు, తరువాత వచనంలో సోమరితనం యొక్క కొన్ని దుష్పరిణామాలను ఆయన మాట్లాడాడు.

**వచనము 11.** తమ జీవనోపాధి కొరకు పనిచేయాలని పౌలు ఎందుకు బలవంతం చేసాడో స్పష్టంగా చెప్పాడు: **కొందరు** [థెస్సలొనీకయలో] **అక్రమముగా నడుచుకొనుచున్నారని** ఆయన **విన్నాడు.** ఆయనకు సమాచారమిచ్చింది ఎవరో చెప్పలేదు, కానీ బహుశా మొదటి పత్రికను అందజేసి తిరిగి వచ్చేటప్పుడు తిమోతి నుండి వచ్చియుండవచ్చు లేదా థెస్సలొనీకయ నుండి కొరింథుకు వెళ్లినవారి నుండి కావచ్చు. ఏ విధము చేతనైనను, సమస్య కొనసాగుతుందని ఆయన విన్నాడు. వారిలో ఇంకా కొంతమంది - ఈ హెచ్చరికల తరువాత కూడా - "అక్రమముగా," లేదా "సోమరితంగా" (NIV) ఉన్నారు. అప్పుడు, పదజాలంతో (గ్రీకులో), ఆయన బహుశా ఈ విధంగా చెప్పాడు, "వారు తీరిక లేకుండా లేరు; వారు తీరిక లేని శరీరాలు." మరో విధంగా, వారు తమ సొంత కార్యాల్లో నిమగ్నమవ్వలేదు, కానీ తిరుగుబోతులు చేస్తున్న పనులు చేస్తున్నారు, అంటే పరుల విషయాలలో "జోక్యం" చేసుకొనుట. అసలు గ్రీకు భాషలో పదజాల ప్రయోగం "పని చేయకపోవుట" కాదు μηδὲν

ἐργαζομένους (*mēden ergazomenous*), కానీ "పరులజోలికి పోవుట" περιεργαζομένους (*periergazomenous*). అలాటి ప్రవర్తన ఖచ్చితంగా సంఘములో సమస్యలను తెస్తుంది ఎందుకంటే సోమరితనమునకు అనేక చెడ్డ పరిణామాలు ఉన్నాయి. సోమరితనము గలవారు సోమరితనమును విడిచిపెట్టాలను పౌలు తరచు హెచ్చరించాడు మరియు వారు పని చేయుటకు తిరస్కరిస్తే వారిని క్రమశిక్షణలో పెట్టమని మిగిలిన వారికి ఆజ్ఞాపించాడు.

**వచనము 12.** అక్రమ జీవితం గడుపుట వలన తమను నేరస్తులుగా భావించిన **వారిపై** పౌలు తన దృష్టిని మలచాడు. ఆయన సమస్యను గూర్చి మాట్లాడుతుండగా, అధికారముతో వేడుకొన్నాడు: **మేము ఆజ్ఞాపూర్వకంగా** [వవ. 6, 10 పై వివరణను చూడండి] **హెచ్చరించుచున్నాము.**[13] ఆయన సహచరులు కూడ ఇమిడి యున్నారు, కానీ ఆజ్ఞ మాత్రం అపొస్తులునిదే (2 కొరింథీ. 10:8). Marshall చెప్పాడు, "మేము ఆజ్ఞాపించుచున్నాము" (వవ. 4, 6) అనునది క్రియ మరియు ఇది ఆదేశకరమైనదిగా కాకుండా ఉపదేశకరమైనదిగా ఉంది, మరియు ఇక్కడ ఇది "మరియు హెచ్చరించుచున్నాము"తో దానితో జోడించబడింది . . . ఇది ఒప్పించే గమనికను పరిచయం చేస్తుంది.[14]

అవరసమైతే పౌలు ఈ ప్రజలను తొలగించుటకు ఇష్టపడినను, ఆయన యొక్క నిజమైన కోరిక వారిని తిరిగి రప్పించుట. ఆయన ఈ ఆజ్ఞను మరియు హెచ్చరికను **ప్రభువైన యేసుక్రీస్తు** నందు చేసెను లేదా క్రీస్తు బోధ సందర్భంలో (వ. 4 పై వివరణను చూడండి) మరియు ఆయన అధికారం చేత. పౌలు వారిని చేయమని ఆజ్ఞాపించిన ప్రత్యేక విషయం ఏంటంటే **నెమ్మదిగా పనిచేయుట,** లేదా "నిశబ్దంగా వారి పనిని చేయుట" (RSV). వారు త్వరగా "కదల్చబడకూడదు" (2:2), కానీ ప్రశాంతంగా మరియు శాంతికరమైన హృదయముతో (1 థెస్స. 4:11తో పోల్చండి), మరియు ఇతరులు తమ కొరకు ఆహారము సిద్ధపరుస్తారని వేచియుండకుండ **సొంతముగా సంపాదించుకొనిన ఆహారము భుజింపవలెను.**

**వచనము 13.** మునుపటి వచనము తక్కువగా నున్న సోమరులను గూర్చి చెప్పబడెను, ఈ వచనము విధేయత కలిగిన ఎక్కువ మందిని గూర్చి మాట్లాడుతుంది. మరోసారి, పౌలు వారిని **సహోదరులు** అని పిలచాడు. తక్కువమందిగా నున్న అవిధేయులు ఏమి చేసారో అనవసరం అని ఆయన ఇప్పుడు చెప్పాడు, విధేయులైనసహోదరులు మాత్రం నిరుత్సాహపడి విడిచిపెట్టకూడదు అని చెప్పాడు. వారి బాధ్యత స్పష్టంగా ఉంది: **మేలు చేయుటలో విసుకవద్దు** (గలతీ. 6:9తో పోల్చండి). "విసుకవద్దు" అనేది ἐγκακέω (*egkakeō*) నుండి వచ్చింది. "సహనంగా ఉండుటలో తప్పిపోతామనే ప్రమాదంలో ఉన్నప్పుడు" పౌలు వారిని హెచ్చరించాడు.[15]

పరిపక్వము చెందిన క్రైస్తవులు సంఘములో నున్న సమస్యలను గూర్చి, కుటుంబ కష్టములను గూర్చి, లేదా ఏ కష్టములలోనైన నిరుత్సాహపడకూడదు ఎందుకంటే మన కొరకు మరణించిన వానికి నమ్మకం కలిగియుండుట "సరియైనది."

మరి ప్రత్యేకంగా, మనం చేసే దాతృత్వ కార్యకలాపాల్లో లేదా మంచి పని చేయుటలో నిరుత్సాహ పడకూడదు ఎందుకంటే థెస్సలొనీకయలో కొంతమంది చేసిట్లుగా కొంతమంది ప్రజలు దాతృత్వమును ద్వార ప్రయోజనాన్ని పొందుకుంటారు. వారు మేలు చేయుటకు విసుకలేదు, కానీ భవిష్యత్తులో వారు చేస్తారని పౌలు భయపడ్డాడని భాష యొక్క స్వభావం సూచిస్తుంది. అందుచేత, ఆయన హెచ్చరిక ప్రతిస్పందనాత్మకంగా కాక క్రియాశీలకంగా ఉంది.

**వచనము 14.** ఇంకను విధేయత కలిగిన ఎక్కువమందితో మాట్లాడుతూ, తక్కువగానున్న అవిధేయులపై ఆయన చర్యను ఆజ్ఞాపించాడు, ముఖ్యంగా **ఈ పత్రిక మూలముగా [ఆయన] చెప్పిన మాటకు ఎవడైనను లోబడనివానిపై.** పని చేయమని అపొస్తులుడు ఆజ్ఞాపించినను దానిని తిరస్కరించిన సోమరులతో ఆయన మాట్లాడెను. ఈ తిరస్కరణ బహుశా పత్రిక ఇవ్వబడిన తరువాత సంఘములో చదువబడినప్పుడు జరిగియుండవచ్చు. ముందు చెప్పబడినట్లుగా, దీని గురించి పౌలు వారితో ఉన్నప్పుడే బోధించెను (వ. 10). ఆయన మొదటి పత్రికలో దీని గురించి ఆయన వ్రాసెను (1 థెస్స. 4:11, 12; 5:14), మరియు ఇప్పుడు స్పష్టంగా ఆయన వ్రాసాడు (వవ. 6-12).

అందుచేత, ఈ సమయంలో తక్కువగానున్న వారు విధేయత చూపకపోతే, సంఘస్తులు ఈ విషయంలో చెర్య తీసుకొని మరియు అలా ఉన్న ఏ వ్యక్తినైనా **కనిపెట్టాలి.** "కనిపెట్టుట" అను పరిభాష గ్రీకు క్రియపదమైన σημειόω (*sēmeioō*) నుండి వచ్చింది, అంటే "గుర్తుగా చేయటం" లేదా "ఆ వ్యక్తిపై ట్యాగ్ [tag] ఉంచడం."[16] ఒక వ్యక్తిని "గమనించడం" కేవలం "ఆయన వైపు చూడడం" మాత్రమే కాదు కానీ బదులుగా "నింద కొరకు గుర్తు పెట్టడం."[17] వాస్తవంగా, **అతనితో సాంగత్యము చేయకుడి** అని లేదా ఆయనతో ఉండకుడని (KJV) పౌలు ఆజ్ఞాపించాడు.

1 కొరింథీ. 5లో వివరించబడిన సందర్భంలో, పౌలు ప్రత్యేకంగా "సాంగత్యము చేయవద్దు" అంటే అలాటి వారితో భుజింపకూడదు అని చెప్పాడు (1 కొరింథీ. 5:11). వారు వారినుండి "తొలగిపోవాలి" (2 థెస్స. 3:6; KJV). ఇది సాంఘీక సంబంధం లేకుండా తెగిపోయే తీవ్రతను సూచిస్తుంది తద్వారా ఆ వ్యక్తి తన ప్రవర్తనకు అసమ్మతిని గ్రహించి మరియు ఇలా ప్రవర్తించే ప్రజలు "మంచిగా నిలబడే" ప్రజలగా సంఘం అనుకోదు మరియు ఆలోచించదని అర్థం చేసుకొంటారు. సాంఘీక సంబంధం లేకుండా తొలగిపోయే తీవ్రతకు కారణం ఏంటంటే **అతడు సిగ్గుపడు నిమిత్తము.** కొన్నిసార్లు మనం ఎక్కువగా ఒత్తిడి చేయబడతాము, కానీ అలాటి విషయం కూడా ఉంది "పరిపూర్ణమైన తోటివారి ఒత్తిడి." ఖచ్చితంగా ఇక్కడ పౌలు మాట్లాడింది అదే. ఆయన నిరీక్షణ ఏంటంటే అలాటి వ్యక్తి క్రైస్తవులతో సాంగత్యమును ఎక్కువగా కోల్పోవుట ద్వార అది తన చర్యలను తిరిగి పరిశీలించిన పిమ్మట ప్రభువు వద్దకు తిరిగివస్తాడని (1 కొరింథీ. 5:5 చూడండి). అయితే, ఒకవేళ ఆ వ్యక్తి క్షమాపణ పొందుటకు మరియు తిరిగి వచ్చుటకు తిరస్కరిస్తే, మరొక అతి ప్రాముఖ్యమైన లక్ష్యం

ఉంది: సంఘ పరమైన పరిశుద్ధతను నిర్వహించుట (1 కొరింథీ. 5:6తో పోల్చండి).

**వచనము 15.** క్రమశిక్షణ కలిగిన వ్యక్తిని గూర్చి, **అతనిని శత్రువునిగా భావింపకూడదని** పౌలు చెప్పెను; లోకము "శత్రువుకు" తలపెట్టినట్లుగా, ఆయనకు హాని కలిగించుటకు వారు చేయగలిగిన సమస్తమును వారు చేయకూడదు. బదులుగా, వారు **సహోదరునిగా భావించి బుద్ధి చెప్పాలి.** Marshall చెప్పాడు "శత్రువు," అనేది ἐχθρός (*echthros*) నుండి వస్తుంది, "ఇది సందేహాస్పదంగా ఉంది, ఎందుకంటే ఒక వ్యక్తి నన్ను ప్రతికుల పద్ధతిలో చూస్తున్నాడు లేదా నేను ఒక వ్యక్తిని నేను ప్రతికుల పద్ధతిలో చూస్తున్నాను అని అర్థమును ఇస్తుంది. ఇక్కడ రెండవ అర్థం సరియైనదిగా కనిపిస్తుంది."[18]

ఆయన ఇంకను "సహోదరుడే" ఎందుకంటే ఆయన క్రీస్తులోకి బాప్తిస్మము పొందాడు (రోమా. 6:1-4), కానీ అపొస్తులుల ద్వార ఇవ్వబడిన రక్షకుని ఆజ్ఞకు విధేయత చూపుటకు తిరస్కరించిన తప్పు చేసే సహోదరుడు (వవ. 6, 14; 1 కొరింథీ. 14:37). ఆయనకు ఇక రక్షణను గూర్చి నిశ్చయత లేదు (హెబ్రీ. 5:8, 9). విధేయత చూపు సహోదరులు "ఒక సహోదరుని వలె బుద్ధి చెప్పుటకు" కారణం ఇదే. దేవుడు "వెక్కిరించబడడు"; అవిధేయులను ఆయన రక్షించడు (గలతీ. 6:7, 8).

ఆచరణాత్మక కోణంలో ఈ విషయమును చూస్తే, ఎక్కువమందికి సోమరితనంగా ఉండు తక్కువమంది పట్ల క్రోధ భావన ఉంటుంది. అలాటి ప్రవర్తన వెలుపల వారి గౌరవమును సంఘము కోల్పోయేట్లు చేసింది (1 థెస్స. 4:11, 12). లోకము "శత్రువును" ద్వేషంతో విమర్శించినట్లుగా వారు భావించకూడదని పౌలు అధిక సంఖ్యకు హెచ్చరించెను. పౌలు మరోచోట చెప్పినట్లుగా వారు ఈ విషయమును ఎదుర్కొని "సాత్వికమైన ఆత్మతో" వారిని కట్టాలి (గలతీ. 6:1).

అయితే, ఒకవేళ సహోదరుడు పశ్చాత్తాపపడని యెడల, "అక్రమముగా నడుచుకొనువారి యొక్క స్వభావమును . . . నమ్మకమైన క్రైస్తవులు ఆమోదయోగ్యమైన మార్గములో విశ్లేషించాలని"[19] పౌలు ఆశించాడని స్పష్టమవుతుంది. అలాటి ప్రవర్తన క్రైస్తవులకు ఇష్టమైనదని ప్రజలు నమ్మకుడదని పౌలు యొక్క ఆశ. ఈ చర్య మరోచోట మాట్లాడిన చర్య లాటిదే. దీనిని లక్ష్యం ఏంటంటే తిరస్కరించిన వారిని రక్షించి మరియు సంఘమును శుద్ధిగా ఉంచడం (1 కొరింథీ. 5:5, 6). అలాటి ప్రవర్తన అంగీకరించబడనిది అని బహిరంగంగా వెల్లడిపరచుట అనేది లేదు (1 కొరింథీ. 5:4). క్రైస్తవులు దూరంగా ఉండాలనే ప్రేమ చూపకుండా ఆదేశించడం (మత్తయి 7:1), కానీ ఇది ప్రేమతో కూడినది మరియు క్రైస్తవులు పాటించుటకు న్యాయనిర్ణేతమైనదిగా ఉంది (యోహాను 7:24; 1 కొరింథీ. 5:12).

ఈ క్రైస్తవ క్రమశిక్షణ, స్థిరంగా మరియు సూటిగా ఉన్నప్పటికీ, రోమన్ కాథలిక్ (Roman Catholic) బహిష్కరణతో సమానం కాదు, ఇది మందలించడం మాత్రమే కాదు కానీ ప్రభావంగా ఒక శత్రువువలె అవిధేయుడైన వానిగా పరిగణిస్తుంది. ఇది ఖచ్చితంగా క్రైస్తవ నియమం కాదు, ఎందుకంటే క్రైస్తవులు తమ శత్రువుకు కూడా

భోజనం పెడతారు (రోమా. 12:20). ఈ విధంగా క్రమశిక్షణను దుర్వినియోగం చేయుట దానిని సరిగా ఉపయోగించకుండా ఉండుటకు ఎవరిని సమర్ధించదు. "హెచ్చరిక" లేదా "మందలింపు" (NIV) అను పదాలలో చూసినట్లుగా సరియైన ఉపయోగం ఏంటంటే కాఠిన్యం, కానీ శ్రద్ధ చూపుటకు వ్యక్తిగత భావనను సూచిస్తుంది. ఇది "సహోదరుడు" అను పదంలో కనిపిస్తుంది.

తిరస్కరించిన వ్యక్తి సాంఘీక సంబంధం నుండి దూరంగా ఉండకుండా ఉండాలంటే వాక్య భాగం ఒక మార్గం చూపిస్తుంది. "సహోదరుడుగా బుద్ధి చెప్పుటకు" విశ్వాసులు ఆయనతో ఉండవచ్చు తద్వారా ఆయన క్షమాపణ పొంది తిన్నగా ఉంటే అది సాధ్యం.

## ముగింపు (3:16, 17)

**16సమాధానకర్తయగు ప్రభువు తానే యెల్లప్పుడును ప్రతి విధముచేతను మీరు సమాధానము అనుగ్రహించును గాక. 17పౌలను నేను నా చేవ్రాతతో వందనమని వ్రాయుచున్నాను; ప్రతి పత్రికయందును అదే గురుతు, నేను వ్రాయుట ఈలాగే. మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకందరికి తోడై యుండును గాక.**

**వచనము 16.** సాధారణంగా మొదటి పత్రికలో మనం కనుగొన్న పౌలు ప్రార్థన ఇదే (1 థెస్స. 5:23, 28). బహుశా ఇక్కడ **సమాధానకర్తగా** పిలువబడిన క్రీస్తు వారిని సమాధానంతో అత్యధికంగా దీవిస్తాడని ప్రార్థన. రోమా. 15:33లో, పౌలు తండ్రిని "సమాధానకర్త" అని పిలచాడు. ఆయన బేధాలను గూర్చి మాట్లాడి క్రమశిక్షణ అనేది అవసరం అని చెప్పాడు కాబట్టి "సమాధానకర్త" అనేది సముచితమైనది (వవ. 6-15). అందుచేత ఆయన పరిపూర్ణంగా వారికి జ్ఞాపకం చేసాడు ఏమనంటే అలాటి క్రమశిక్షణ ఎప్పుడు అవసరమంటే, అది "సమాధానకర్తయగు" ప్రభువు కోరినదానికి తిరస్కరించిన సమూహం వ్యతిరేకంగా చేసినప్పుడు. మరోవైపు, క్రీస్తు సమాధానం అంటే అన్యులతో మనకున్న సంబంధాల్లో ఎల్లప్పుడు కలహాలు లేకపోవడం కాదు (మత్తయి 10:34-36). అయితే, క్రైస్తవులు దేవునితో సమాధానంగా ఉన్నప్పుడు (ఫిలిప్పీ. 4:7), వారు ఇతరులతో కూడా సమాధానంగా ఉంటారు.

ఈ సమాధానమునకు మూలం ఏంటంటే దేవునికి మానవునికి మధ్య సమాధానం కలుగుటకు (రోమా. 5:10), మరియు మానవునికి మానవునికి మధ్య సమాధానం కలుగ జేయుటకు (ఎఫెసీ. 2:14-16) మరణించిన వాడే. సమాధానమును అనుగ్రహించు వానిపై పౌలు నమ్మకముంచింది వ్యక్తిగతంగా **ప్రభువే, కానీ** ప్రతినిధిగా కాదు. వారు ఈ **సమాధానమును ప్రతి విధముచేతను** మరియు కేవలం ఒక అధిక స్థానంలో కాక ఎల్లప్పుడును కలిగియుండాలని ప్రార్థించాడు. క్లిష్ట పరిస్థితుల్లో కూడ అది ఉండాలని ఆయన కోరాడు ఎందుకనగా దేవుని సమాధానం తీవ్రమైన తుఫాను పరిస్థితులను కూడా ఆపగలదు. ప్రభువు నుండి సమాధానమును పొందుకొనుటతో పౌలు ప్రార్థనను ఆపలేదు. ప్రభువు తానే **వారితో** ఉండాలని

ప్రార్థించాడు (మత్తయి 18:20; 2 కొరింథీ. 13:11తో పోల్చండి). తరువాత, ఆ ప్రార్థన వారందరి కొరకు చేసాడు, మోసకరమైన తక్కువమందికొరకు కూడా ప్రార్థించాడు. వాస్తవంగా, వారు పశ్చాత్తాపపడతారనే ఆశావాద కోరిక దానిలో ఉంది.

**వచనము 17.** ఈ మాటలతో పత్రిక ముగింపుకు వచ్చింది మరియు మనం సంతకం అని పిలచే ముగింపుకు వచ్చింది. అనేక పౌలు పత్రికలు అపొస్తలుడు వ్రాయించిన లేఖకుడి ద్వారానో లేదా కార్యదర్శి ద్వారానో వ్రాయబడ్డాయి (రోమా. 16:22). అయితే, నిజముగా తనవి కాని కొన్ని పత్రికలు పౌలు "ద్వార" అందజేయబడినట్లుగా కనిపిస్తున్నాయి (2 థెస్స. 2:2). అందుచేత, తన **చేవ్రాతతో** పత్రిక చివర వ్యక్తిగతంగా కొన్ని మాటలు వ్రాయుట అవసరమైనది తద్వారా నిజంగా అతడే పత్రికలు వ్రాసాడనే భావన **ప్రత్యేక గురుత** ద్వార గ్రహించబడుతుంది. గ్రీకు పదసమూహము τῇ ἐμῇ χειρὶ Παύλου (*tēi emēi cheiri Paulou*) "నా చేవ్రాతతో" అని అనువదించబడింది.

ప్రతి పత్రికలోను వారు ఈ "గురుతు" కొరకు వేచియుండాలి (గలతీ. 6:11; 1 కొరింథీ. 16:21; కొలస్సీ. 4:18తో పోల్చండి). వారికి మంచి అభిప్రాయమును కలుగజేయుటకు తన చేవ్రాతతో తన శైలిని 17 మరియు 18 వచనాలలో వ్రాసాడు. ఆ విషయం నుండి, ఈ చేవ్రాత కనిపించి తనదానివలె కనిపించినది మాత్రమే వారు అంగీకరించాలి.

పదజాలము 1 థెస్స. 5:28 వలెనే ఉన్నవి. పౌలు సహజంగా అతని పత్రికలను ముగించే ప్రార్థన. వాస్తవంగా, 2 కొరింథీ. 13:14 ఇలా చదువబడుతుంది, "ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండును గాక." క్రీస్తు తన **దయలో**, లేదా కృపలో, ఇవ్వదగిన దీవెనలన్నీ పొందుకొనడానికి ఇది థెస్సలొనీకయులు చేసిన ప్రార్థన.

## అన్వయము

ఈ ముగింపు అధ్యాయము "జ్ఞాపకం"గా కనబడుతుంది. ఏదీ కూడా క్రొత్తది లేదు దీనిలో. ఈ పత్రిక యొక్క మునుపటి భాగంలో మరియు మొదటి పత్రికలో చెప్పబడిన కొన్ని సత్యాలను పునరావృతం చేస్తున్నాడు.

పౌలు పత్రికల లక్షణంగా, ఈ పత్రిక యొక్క చివరి భాగం ఆచరణాత్మకమైనది. ఈ భాగమును ఆరంభించు "చివరి" అనేది వ్రాయుటకు ప్రాముఖ్య భాగమును తెలియజేస్తుంది మరియు ఇవ్వబడిన వాదన నుండి వచ్చు ఆచరణాత్మక విషయాలను తెలియజేయుటను సూచిస్తుంది. "చివరి" అనేది "మిగిలిన" భాగమును తెలియజేస్తుంది.

## “మీరు ప్రార్థించునప్పుడు” (3:1, 2)

వచనము 1లో ప్రార్ధనకు పౌలు యొక్క విన్నపం వర్తమానకాలంలో ఉంది. అంటే థెస్సలొనీకయులు అయన కొరకు ప్రార్థించుచున్నారని పౌలు విన్నాడు, మరియు తరచు చేస్తుండమని వారిని అడుగుతున్నాడు.

ప్రత్యేక ప్రార్ధన ఆయన కొరకు చేయాలని కోరాడు. అలాటి ప్రార్ధనలు మనలో ఎవరూ కోరుకోరు?

*“నిజాయితీగల హృదయాలకు వాక్యము ప్రకటించబడులాగున ప్రార్థించండి.”* సువార్త “త్వరగా ప్రకటించబడాలని” కోరుకొన్నాడు. గ్రీకు పదం τρέχω (*trechō*) అంటే “పరిగెత్తడం.” “త్వరగా వ్యాపించడం” మరియు “మహిమపరచబడడం” అను రెండు పదాలు వార్తమానకాలంలో ఉన్నాయి, ఆ విన్నపము తరచుగా మరియు పరిపూర్ణంగా దేవుని వాక్యమును విజయవంతం చేయాలని సూచిస్తుంది.

*“సేవ చేయుటకు మనం సురక్షితంగా ఉండాలని ప్రార్థించండి.”* పౌలుకు ఆ సమయంలో శ్రమ కలిగిస్తున్న శత్రువుల నుండి విడిపించబడుటకు ప్రార్థించమని కోరియుండవచ్చు. ఇక్కడ సూచించబడింది కొరింథులో ఆయనకు కష్టం కలిగిస్తున్న యూదులు కావచ్చు - అపొస్తలుల పరిచర్యను వ్యతిరేకించిన యూదులు కావచ్చు (అపొ. 18:1-18). థెస్సలొనీకయలో మరియు బెరయలో ఆయనను వ్యతిరేకించిన యూదులు కావచ్చు (అపొ. 17:5, 13).

వ్యతిరేకత ఉంటుందని పౌలుకు తెలుసు ఎందుకంటే అందరికీ విశ్వాసం లేదు. మన పరిస్థితి మెరుగు కాకపోవచ్చు.

ప్రార్థనలో మనవి కొన్ని ప్రాముఖ్యమైన విన్నపాలు ఏమిటి? ఇతరులను మనం ఏ విషయం కొరకు ప్రార్థించమని కోరుతాము? ఖచ్చితంగా, జాబితాలో ఈ రెండు విషయాలో ఉన్నతంగా ఉన్నవి. EC

## “మా కొరకు ప్రార్థించండి” (3:1, 2)

దేవుడు ప్రార్ధనకు సమాధానం ఇస్తాడని పౌలు నమ్మాడు. ఆయన తరచు సంఘం కొరకు ప్రార్థించాడు మరియు ఆయన కొరకు ప్రార్థించమని సంఘమును కోరాడు. అరాధానలో దేవునితో మాట్లాడడమే ప్రార్ధన. మనం ప్రార్థించినప్పుడు, మనం కృతజ్ఞతార్పణలు తెలియజేస్తాము, విన్నపాలను తెలియజేస్తాము, లేదా మన భావనలను దేవునికి తెలియజేస్తాము. “నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వకమైనది బహు బలము గలదై యుండును” (యాకోబు 5:16). పౌలు థెస్సలొనీకయులకు ఈ క్రింది వాటి గురించి ప్రార్థించమని చెప్పాడు:

*“దేవుని వాక్యము వేగంగా వ్యాపిస్తుంది”* (వ. 1). “దేవుని వాక్యము” సువార్త (1 థెస్స. 2:8 చూడండి). ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి యేసు సువార్త “వేగంగా వ్యాపిస్తుందని” నిరీక్షించాడు. రిలే రేసులో (relay race) వేగంగా పంపించు లాఠీని ఊహించండి; ఆ విధంగా సువార్త వ్యాపిస్తుందని పౌలు అభిప్రాయం. కీర్తనలు 147:15

దేవుని గూర్చి ఈ విధంగా చెప్పాడు, "భూమికి ఆజ్ఞనిచ్చువాడు ఆయనే ఆయన వాక్యము బహు వేగముగా పరుగెత్తును."

*"ప్రభువు వాక్యము . . . మహిమపరచబడును"* (వ. 1). "మహిమపరచబడుట" వలన పౌలు యొక్క అభిప్రాయం ఏంటంటే సువార్తను వినువారు వాక్యమును ప్రాముఖ్యంగా తీసుకోవాలి, అది దేవుని సందేశం అని గ్రహించాలి గానీ ఒక వ్యక్తి యొక్క తత్వ్జ్ఞానము కాదు.

థెస్సలొనీకయులు సందేశమును మంచిగా అంగీకరించారు మరియు పౌలు వారిని మెచ్చుకొన్నాడు (వ. 1). దేవుని వాక్యమును వారు యెత్తి పట్టుకొని మహిమపరచారు. 1 థెస్స 2:13లో పౌలు అలాటిదే వ్రాసాడు, "ఆ హేతువుచేతను, మీరు దేవుని గూర్చిన వర్తమాన వాక్యము మావలన అంగీకరించినప్పుడు, మనుష్యుల వాక్యమని ఎంచక అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని అంగీకరించితిరి గనుక మేమును మానక దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము." సువార్త దేవుని వాక్యమని మనం దానిని హత్తుకోవాలి. సువార్త "నమ్ము ప్రతివానికి రక్షణ కలుగజేయు దేవుని శక్తి" (రోమా. 1:16).

*"మనము మూర్ఖుల నుండి మరియు దుష్టుల నుండి తప్పించబడతాము: అందరికీ విశ్వాసం లేదు కాబట్టి"* (వ. 2). ప్రతియొక్కరు సత్యమును అంగీకరించలేరు. అందరు విశ్వసించుటకు పిలువబడ్డారు, కానీ ఈ అందరు ఈ అవకాశమును సద్వినియోగపరచుకోరు. పౌలు మరియు ఆయన సహచరులు చెప్పిన సిద్ధాంతాలను తిరస్కరించిన ప్రజలను ఆయన పేర్కొన్నాడు. ఈ "మూర్ఖులు మరియు దుష్టమనుష్యులు" బహుశా యేసుక్రీస్తును అంగీకరించని యూదులు. వారు తరచు పౌలును మరియు అతని మనుషులను వ్యతిరేకించారు.

అపొస్తలుల కార్యములు 17లో, గ్రీకుల నుండి పౌలు విజయవంతమైన సమాధానమును పొందుకొన్నాడు కానీ యూదులు మత్సరపడి, "పనిపాటలేక తిరుగు కొంతమంది దుష్టులను వెంటబెట్టుకొని" గొడవను ప్రారంభించారు (అపొ. కా 17:5). వచనము 2 వ్రాసినప్పుడు బహుశా ఈ సంఘటన లేదా ఇలాటి సంఘటన పౌలు మనసులో ఉండవచ్చును. ఈ అరుపుల వలన ఆయన ఆ ప్రదేశము విడచి బెరయకు వెళ్లవలసివచ్చెను.

కోరింథులో, యూదుల ఆరోపణల వలన గల్లియోను యెదుట పౌలును ఉంచినప్పుడు. లూకా వ్రాసెను, "గల్లియోను అకయకు అధిపతిగా ఉన్నప్పుడు యూదులు ఏకీభవించి పౌలు మీదికి లేచి న్యాయపీఠము [βῆμα, *bēma*]" ఎదుటకు అతని తీసుకొనివచ్చెను (అపొ. 18:12). అలాటి మనుషుల నుండి "తప్పించబడుటకు" ప్రార్థనలను కోరుకొనుటలో ఆశ్చర్యపడనవసరము లేదు.

వారు ఎదుర్కొన్న విశేషమైన సమస్యల కొరకు థెస్సలొనీకయులు ప్రార్థించవలసియున్నట్లే, వాక్యమును ప్రకటించుట మరియు "దుష్ట ప్రజల" నుండి విమోచన వంటి మన పరిస్థితుల కొరకు కూడా మనం ప్రార్థన చెయ్యాలి. సువార్త

లోకమంతా ప్రకటింపబడుట కొరకు మనం ప్రార్థించాలి, కొన్ని దేశములు మరియు జాతుల కొరకు ప్రార్థించాలి, మరియు క్రీస్తు ద్వారా దేవుడిచ్చిన రక్షణ అను వరమును అనేక ప్రజలు హత్తుకొనుటకు ద్వారములు తెరువబడుటకు ప్రార్థించాలి. విడుదల కొరకు కూడా మనం ప్రార్థించాలి. పలు దేశాలలో పలు స్థాయిలలో మత స్వాతంత్రాలు ఉన్నాయి, కాని దేవుని వాక్య ప్రకటనకు ఆటంకం కలిగించు ప్రజలను క్రైస్తవులు అన్ని చోట్ల ఎదుర్కొంటారు. సువార్త భూదిగంతముల వరకు చేరుటలో ఏది ఆపకుండా మనం బహిరంగంగా, వ్యక్తిగతంగా, మరియు ఎడతెగక ప్రార్థన చేద్దాం. EE

## "ప్రభువు నమ్మదగినవాడు" (3:3)

"విశ్వాసము అందరికి లేదు" అని 2వ వచనం చివరిలో పౌలు వ్రాస్తున్నాడు. పదములతో ఆడుతూ, ఈ కథనం తరువాత "అయితే ప్రభువు నమ్మదగినవాడు" అని ఆయన చెబుతున్నాడు. దేవుని నమ్మకత్వము దుష్ట మానవుని యొక్క నమ్మకత్వ లేమికి భిన్నంగా ఉంది. "దేవుడు నమ్మదగినవాడు" అంటే అర్థం ఏమిటి?

*ఆయనపై మనం ఆధారపడవచ్చు.* ప్రజలు చాలా సార్లు వాగ్దానాలను ఉల్లంఘిస్తారు, కాని దేవుడు ఎన్నడు అలా చెయ్యడు (రోమా. 3:4; 1 కొరింథీ. 1:9; 2 కొరింథీ. 1:18; 1 థెస్స. 5:24; హెబ్రీ. 6:18). క్రైస్తవులందరు ఆయనకు ప్రార్థన చెయ్యాలి మరియు ఆయన వారి అవసరతలకు స్పందిస్తాడు.

*ఆయన మనలను "బలపరుస్తాడు."* దేవుడు శక్తిగలవాడు. "దేవునితో అన్ని సాధ్యము" (మత్తయి 19:26) అని యేసు చెప్పాడు. "బలపరచుట" అను పదమునకు గ్రీకు పదం στηρίζω (*stērizō*), మరియు స్థాపించుట లేక స్థిరపరచుట లేక మద్దతు ఇచ్చుట అని అర్థము. వరద సమయంలో కొన్ని వేల ఇసుక బస్తాల ద్వారా ఒక ఆనకట్టను మద్దతు ఇచ్చునట్లే, దేవుడు మనకు మద్దతు ఇస్తాడు. యుగ సమాప్తి వరకు మనతో ఉంటానని క్రీస్తు వాగ్దానం చేస్తున్నాడు (మత్తయి 28:20). "నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను" (ఫిలిప్పీ. 4:13) అని వ్రాస్తున్నప్పుడు పౌలు ఈ దైవిక మద్దతును గ్రహించాడు.

*ఆయన మనకు "భద్రత" ఇస్తాడు.* దేవుడు థెస్సలొనీకయులను "దుష్టుని" నుండి కాపాడతాడని పౌలు వ్రాస్తున్నాడు. πονηρός (*ponēros*) అను గ్రీకు పదం యొక్క అర్థం సామాన్య రీతిలో చెడ్డవాడు కావచ్చు లేక NASBలో ఉన్నట్లు "దుష్టుడు" కూడా కావచ్చు. "దుష్టుడు" అను పదం సాతానును సంబోధిస్తుంది (ఎఫెసీ. 6:16 చూడండి). "చెడు" అను పదం సాతాను చేయు పనులను సూచిస్తుంది. దేవుని భద్రత అను రూపకం దేవుని ప్రజలు అపాయకరమైన మార్గము నుండి బలమైన ప్రాకారముల ద్వారా చుట్టబడి భద్రపరచబడతారనే అర్థమును ఇస్తుంది.

శోధనలను అధిగమించుటకు దేవుడు మనలను బలపరుస్తాడు. మన కంటే బలమైనవారి నుండి ఆయన మనలను కాపాడతాడు. ఇలాంటి మాటలతోనే పౌలు కొరింథీ సహోదరులను బలపరుస్తున్నాడు, "సాధారణముగా మనుష్యులకు కలుగు

శోధనతప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింపగలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపబడనియ్యడు. అంతేకాదు, సహింపగలుగుటకు ఆయన శోధనతో కూడ తప్పించుకొను మార్గమును కలుగ జేయును" (1 కొరింథీ. 10:13). శోధింపబడినప్పుడు, దానిలో నుండి బయటకు వచ్చు మార్గమును తీసుకొనుటకు మనం సిద్ధంగా ఉండాలి; కాని మనం ధృడంగా ఉండుటకు కావలసిన బలం మరియు భద్రతను ఇస్తూ దేవుడు మన పట్ల నమ్మదగినవానిగా ఉంటాడు. EE

## "మనము ప్రభువునందు నమ్మకము కలిగియున్నాము" (3:4)

పౌలు వారికిస్తున్న ఆజ్ఞలను థెస్సలొనీకయులు అనుసరిస్తారని పౌలు నమ్మకము కలిగియున్నాడు. ఆయనకు అట్టి నమ్మకము ఎందుకుఉంది? సంఘము పౌలు యొక్క బోధలను పాటిస్తుంది అని ఆయనకు నిర్ధారణ కలిగించుటకు సంఘము ఏమి చేసింది?

*పౌలు యొక్క నమ్మకము "ప్రభువునందు ఉండెను."* వారు "ప్రభువునందు" క్షమాపణ పొందిన, విధేయులైన విశ్వాసులు అని పౌలు గుర్తించాడు కాబట్టి ఆయన వారిని నమ్మాడు. "ప్రభువునందు" ఉన్న ప్రజలు క్రైస్తవ నియమాలకు నమ్మకంగా ఉంటారని వారిపై ఎక్కువ నమ్మకం కలిగియుండు పొరపాటు మనం చేయవచ్చేమో. మన నమ్మకం ప్రజలలో లేదుగాని వారిని చీకటి నుండి వెలుగులోనికి నడిపించిన దేవునిలో ఉంది (కొలొస్సి. 1:13; 1 యోహాను 1:7).

*ఆయన ఆజ్ఞాపించినదానిని వారు చేస్తారని పౌలు నమ్మాడు.* ఆయన ఇచ్చిన ఆజ్ఞలు ఆయనవి కావు (1 కొరింథీ. 14:37). అవి ఆయన దేవుని నుండి అందించిన "పరంపరలు" లేక బోధలు (2 థెస్స. 2:15). వారు బోధలను పాటించి ఈ శ్రమలలో సహనం కలిగియుండుట ద్వారా నమ్మకత్వమును కనబరచారు (1:4).

*ఆయన ఆజ్ఞాపించిన దానిని వారు చేస్తారని పౌలు నమ్మాడు.* వారు నిజముగా మార్పు చెందారు, మరియు వారు కష్ట పరిస్థితులను సహిస్తుంటారు. పౌలు ఇక్కడ తన మదిలో కలిగియున్న ఆలోచనలు, 6వ వచనములో "అక్రమముగా నడుచుకొను" వారి నుండి తొలగిపొమ్ము అని ఆయన చెబుతున్న మాటలలో భాగంగా ఉన్నాయి. కొన్ని నియమాలను పాటించునట్లు వారు వాటిని జ్ఞాపకం ఉంచుకుంటారని ఆలోచిస్తున్నానని పౌలు చెప్పుట లేదు. కాని, అక్రమముగా నడుచు సోదరుడు లేక సోదరి నుండి సహవాసమును విరమించుకొనుట వంటి కష్టమైన నిర్ణయాలు తీసుకొనవలసివచ్చినప్పటికీ, వారు సరైనది చేస్తారనే నమ్మకమును ఆయన వ్యక్తపరచాడు.

మన విషయం ఏమిటి? మనం కష్టమైన ఆజ్ఞలను పాటిస్తామా? మనం ముఖ్యంగా సామాన్యమైనవాటిని పాటిస్తాము: పాపములను కడుగుకొనుట కొరకు బాప్తిస్మము, "మొదటి దినమున" సంఘములో చేరుట, మరియు సంఘములో

పెద్దలను మరియు పరిచారకులను నియమించుట. కష్టమైన ఆజ్ఞల విషయం ఏమిటి? అక్రమము చేయు ప్రజల నుండి దూరంగా ఉండుటకు మనం సమర్పణ కలిగియున్నామా? అవిధేయతను మనం నిరుత్సాహపరుస్తామా? ఒక సహోదరుడు లేక సోదరికి మన హెచ్చరిక అవసరమైనప్పుడు వారిని ఎదురించుటకు మనం ఇష్టపడుచున్నామా? "అత్యంత కష్టమైన ఆజ్ఞలో కూడా ఆమె నన్ను అనుసరిస్తుంది" అని దేవుడు నిశ్చయముగా చెప్పగల సంఘముగా మనం ఉండుటకు ఆయన మనకు సహాయం చేయునుగాక. EE

## క్రీస్తు వైపుకు మన హృదయములను త్రిప్పుకొనుట (3:5)

పౌలు థెస్సలొనీకయ సంఘములోని క్రైస్తవులపై విశ్వాసం చూపుతూ వారిని ప్రోత్సహిస్తుండగా, వారి ఆలోచనలను, చిత్తములను, మరియు భావనలను ఆయన వైపు ప్రేరేపించుటలో వారికి ఆయన సహాయం చెయ్యాలని పౌలు క్రీస్తును కోరాడు. మనం మన హృదయాలను త్రిప్పుకోవాలి . . .

*"దేవునియందలి ప్రేమలోనికి."* దేవుడు మన కొరకు కలిగియున్న ప్రేమను పౌలు సూచిస్తున్నాడు (రోమా. 5:5, 6). మనం ఆయనను తిరిగి ప్రేమించునట్లు ఆయన ప్రేమ మనలను బలవంతం చేస్తుంది (2 కొరింథీ. 5:14, 15). మనం దేవుని ప్రేమించునప్పుడు, ఆయన మాటను విని ఆయన ఆజ్ఞలు పాటిస్తాము (యోహాను 14:23).

*"క్రీస్తు చూపిన ఓర్పులోనికి."* క్రీస్తు చూపిన ఓర్పుకు పోలిన ఓర్పు సంఘము కూడా కలిగియుండాలని పౌలు ప్రార్థించాడు. యేసు కుటుంబం ఆయనను హేళన చేసింది, మరియు అధికారులు ఆయనను దూషించారు. ఒక శిష్యుడు ఆయనను అప్పగించాడు కూడా. ఆయన ప్రజలు ఆయనను సిలువ వేశారు. వీటన్నిటి మధ్య కూడా, మన రక్షణ కొరకు మరణించు గురి వైపు ఆయన ఓర్పుతో కొనసాగాడు.

జీవితం మనకు ఇచ్చు ఆటంకములచే నిరుత్సాహపడకుండా, మనం "క్రీస్తు వైపు చూడాలి" (హెబ్రీ. 12:2). మనం ఏ సమస్యలు ఎదుర్కొనుచున్నాము? మన సమస్యలు ఇంటి దగ్గర కావచ్చు, సంఘములో, పనిలో, లేక స్కూల్లో కావచ్చు, కాని క్రీస్తు వైపు చూచుట ద్వారా, ఓర్పు కలిగియుండుటకు కావలసిన శక్తిని ఆయన మనకు ఇస్తాడు. EE

## దేవుడు మన కొరకు ఏమి చెయ్యగలడు (3:3-5)

దేవుని నమ్మకత్వమును చూపించుట మన సహోదరులను ప్రోత్సహించుటకు ఒక మార్గం. ఈ జ్ఞాపిక ద్వారా పౌలు తన పత్రికను ఆరంభిస్తున్నాడు. దేవుడు వారితో ఉంటాడని మరియు వారి పరిస్థితులలో వారికి కావలసినవి ఆయన వారికి ఇస్తాడని సహోదరులు తెలుసుకోవాలని ఆయన కోరాడు.

*"ఆయన మీకు బలమునిస్తాడు."* వారు సత్యము మరియు విశ్వాసములో

స్థిరముగా ఉండగా దేవుడు వారిని ప్రోత్సహిస్తాడు. ఆయన తన పిల్లలను స్థిరపరుస్తాడు.

*"ఆయన మిమ్మును దుష్టుని నుండి కాపాడును."* ఆయన నమ్మకత్వము వారిని దుష్టుని నుండి కాపాడును. అపవాది గర్జించు సింహము వలె ఎవరిని మ్రింగుదునా అని ఎదురుచూస్తుంది (1 పేతురు 5:8). యేసు ద్వారా ఎల్లప్పుడూ మనం దేవునిలో దాగుకొని ఉండాలి.

*"ఆయన మీ హృదయములను దేవునియందలి ప్రేమ వైపుకు ప్రేరేపించును."* వారు తమ కొరకు దేవుని ప్రేమ యొక్క లోతైన జ్ఞానంలోనికి మరియు దేవుని మరింత ప్రేమించుటలోనికి ప్రేరేపించబడతారు. ఆయన ప్రేమలోనికి మనలను నడిపించుటకు దేవుడు ఎల్లప్పుడూ కృషి చేస్తాడు.

*"క్రీస్తు చూపిన ఓర్పునకు ఆయన మిమ్మును నడిపిస్తాడు."* "స్థిరముగా ఉండుట" అనునది ఇక్కడ ఉత్తమ అనువాదం. ఇక్కడ సహనంతో ఎదురుచూచుట కాదు, ఓర్పు కలిగియుండుట అర్థము. మరొక మాటలో, భూమి మీద ఉన్నప్పుడు క్రీస్తు కనుపరచిన ఓర్పును వారు తమ హృదయాలలో కలిగియుండాలని ఆయన కోరుతున్నాడు.

దేవుడు తన పిల్లల కొరకు ఏమి చేస్తాడు? ఆయన మనలను స్థిరపరుస్తాడు, దుష్టుని నుండి దూరంగా ఉంచుతాడు, మరియు క్రీస్తులో సహనములోనికి నడిపిస్తాడు. మనం సంతోషంగా లేమా? ఎంత గొప్ప పరలోకపు తండ్రిని మనం కలిగియున్నాము! EC

## అక్రమముగా నడుచుకొనువారితో వ్యవహరించుట (3:6-12)

సమాజములో క్రైస్తవులు కలిసి ఎలా జీవించాలో చెబుతూ పౌలు థెస్సలొనీకయులకు ఈ స్పష్టమైన హెచ్చరికలు ఇచ్చాడు. ఆయన వారికి ఏమని చెప్పాడు? సహోదరులు ఐక్యత కలిగి ఎలా జీవించాలి?

*"అక్రమముగా నడుచుకొనువాని నుండి తొలగిపోవాలి."* అక్రమ జీవితమును జీవించుచున్న లేక సోమరిగా జీవించుచున్న సహోదరునితో వారు సహవాసం చేయకూడదు. "అక్రమము" (KJV) అను పదము సైన్యములో ఉపయోగించు పదము మరియు "స్థాయికి వెలుపల ఉన్న వారు" అని దీని అర్థము.

"మన ప్రభువైన యేసు క్రీస్తు పేరట" ఆయన ఈ ఆజ్ఞను ఇస్తున్నాడు. ఈ వ్యక్తీకరణ పౌలు ద్వారా సాధ్యమైనంత అధికారికంగా ఉంది. కాని అదే సమయంలో అక్రమముగా ఉన్న వ్యక్తిని పౌలు "సహోదరుడు" అని కూడా గుర్తిస్తున్నాడు. అతడు అన్యుడు అన్నట్లు వ్యవహరించకూడదు, కాని అతడు కుటుంబములో భాగమే.

"తొలగిపోవు" (KJV) అను పదం సముద్రములో యాత్రికులను ఒడ్డుకు చేర్చుట లేక అసహ్యమునకు చిహ్నంగా వస్త్రమును సమకుర్చుటను చిత్రీకరిస్తుంది. మనం వారి కంటే ఉన్నతమైనవారమని వారి నుండి తొలగిపోవుట దీని అర్థం కాదుగాని,

అక్రమము చేయువారి క్రియలను మనం సమర్థించమని ఇది గుర్తిస్తుంది.

మనిషి యొక్క సోమరితనమును గూర్చి ఇక్కడ చేసిన చర్చ అతడు ప్రోత్సాహకరమైన సందేశమును తిరస్కరించాడని సూచిస్తుంది. పని చేయుటకు తిరస్కరించిన వ్యక్తికి సహవాసం లేక సామాజిక గుర్తింపు ఇవ్వకూడదు.

*"మమ్మును పోలి నడుచుకొనుడి."* పౌలు వారితో ఉన్నప్పుడు క్రమముగా నడుచుకున్నాడు. కాబట్టి పని చేయుటకు ఇష్టపడని వ్యక్తికి ఆహారం ఇవ్వవద్దని వారిని ఆయన హెచ్చరించుచున్నాడు. ఇక్కడ పౌలు సోమరి వాడై స్వాభావికంగా పని చేయుటకు ఇష్టపడని వ్యక్తిని సంబోధిస్తున్నాడు. ఇట్టి వ్యక్తి ఇతరుల ఖర్చుతో తినకూడదు. వాస్తవానికి, వారు అతనిని గద్దించాలి.

ఇది మనందరికీ ఉన్న బాధ్యత; ఎవరు దీనిని తిరస్కరించకూడదు. తన బాధ్యతను నెరవేర్చుటలో విఫలమైన క్రైస్తవుని మనం గద్దించాలి. ఈ విధంగా గద్దించినప్పుడు, మనం ఆ వ్యక్తిని గాయపరచుట లేదుగాని, విరిగిన జీవితాలను స్వస్థపరచి వాటిని కట్టుటకు వీలుగా కఠినమైన ప్రేమను చూపుచున్నాము. EC

## అక్రమము చేయువారి నుండి తొలగిపొమ్ము (3:6-17)

తన ప్రజలను ఐగుప్తు నుండి బయటకు నడిపించమని దేవుడు మోషేకు ఆజ్ఞ ఇచ్చాడు (నిర్గమ. 3:10). అతడు దేవుని రాయబారి అని ఇశ్రాయేలీయులు తెలుసుకొనుటకు మోషే దేవుని శక్తి ద్వారా వారి ఎదుట అనేక అద్భుతాలు చేశాడు. అయినను అరణ్య యాత్రలో, కోరహు, దాతాను, మరియు అబీరాము మోషే మరియు అతని సోదరుడైన అహరోనుపై తిరుగుబాటు చేశారు (సంఖ్యా. 16:3). ఈ ప్రజలు అక్రమము చేస్తూ దేవుని నాయకులపై తిరుగుబాటు చేశారు. వారి తిరుగుబాటు వలన, దేవుడు సముహంతో ఇలా అన్నాడు, "ఈ దుష్టుల గుడారముల యొద్ద నుండి తొలగిపోవుడి" (సంఖ్యా. 16:26). అనగా, "మిమ్మును మీరు వారి నుండి వేరుచేసుకొనుడి!" తరువాత దేవుడు వారి పాదముల క్రింద ఉన్న భూమిని తెరచి వారిని మ్రింగునట్లు చేశాడు (సంఖ్యా. 16:31-33).

దేవుని మనం గంభీరంగా తీసుకొని ఆయన మాట వినాలని స్పష్టమవుతుంది. కొన్ని సార్లు ఆయన అవిధేయులను సూటిగా శిక్షిస్తాడు (సంఖ్యా. 16). మరి కొన్ని సార్లు తన ప్రజలు వారిని క్రమశిక్షణలోనికి తేవాలని కోరతాడు (2 థెస్స. 3). ఈ రెండు సందర్భాలలో, విధేయులు మరియు తిరుగుబాటు చేయువారి మధ్య ఒక స్పష్టమైన గీత గీయబడినది.

*"అక్రమమైన జీవితమునకు అర్థము."* గ్రీకు పదమైన ἀτάκτως (*ataktōs*) యొక్క సామాన్య అర్థము "మంచి పద్ధతికి వ్యతిరేకం, *అక్రమము."*[20] ఇది ఒక మిలటరీ పదము అని, దీని అర్థం "స్థాయికి వెలుపల" అని Robertson సూచించాడు.[21] దేవుని సైన్యములో ఒక సైనికుడు కమాండర్ యొక్క మాటను వినుటను నిరాకరించుట ఇక్కడ దృశ్యము. బైబిల్ అనేక రకముల అదైవిక స్వభావమును సూచిస్తుంది:

జారత్వము, విగ్రహారాధన, దూషణ, మద్యపానము, మోసపరచుట, కలహములు, అబద్ధ బోధ, సోమరితనం, మరియు వ్యర్థమైన మాటలు (1 కొరింథీ. 5:11; తీతు. 3:10; 2 థెస్స. 3:6-15; 2 యోహాను 9-11). వీటిలో ఏ కార్యమైనా లేక దేవునికి విరోధంగా ఉండు ఇతర ఏ కార్యములైన అక్రమముగా పరిగణించబడతాయి.

2 థెస్సలొనీకయులకు 3లో, పౌలు ఒక నిర్దిష్టమైన సమస్యను గూర్చి మాట్లాడుతున్నాడు. రెండవ రాకడను గూర్చి పౌలు యొక్క బోధను కొందరు థెస్సలొనీకయులు అపార్థం చేసుకున్నారు (2 థెస్స. 2:1-5). వారు పని చేయుట మానివేసి ఇతరుల సహాయంతో జీవిస్తున్నారు (వ. 8). 11వ వచనములో పౌలు చెబుతున్నాడు, "మీలో కొందరు ఏ పనియు చేయక పరులజోలికి పోవుచు, అక్రమముగా నడుచుకొనుచున్నారని వినుచున్నాము." ఈ ప్రజలను గద్దించాలని మరియు వారి ఆర్థికంగా సహాయం చెయ్యకూడదని పౌలు హెచ్చరించుచున్నాడు (వ. 15). సోమరులుగా ఉండకూడదని తల్లిదండ్రులు తమ పిల్లలకు బోధించాలి. సంఘ నాయకులు సభ్యులకు కష్టపడి పనిచేయాలని బోధించాలి. తమ బాధ్యత తామే తీసుకొనునట్లు ప్రభుత్వాలు నాగరికులకు బోధించాలి.

*"అక్రమ జీవితం": అపొస్తలుల బోధకు ఉల్లంఘున.* పౌలు థెస్సలొనీకయలో ఉన్నప్పుడు, తాను స్వయంగా వారికి బోధలను మరియు పరంపరలను అందించాడు (వ. 6). ఇక్కడ ఆయన ప్రస్తావించిన అక్రమ స్వభావము తాను నోటితో బోధించిన బోధలకు ఉల్లంఘునగా ఉంది.

అనేక సార్లు తన బోధలలో పౌలు సోమరితనమును గూర్చి లేక అక్రమ మార్గమును గూర్చి ప్రస్తావించాడు. 6వ వచనములో, సహోదరులు అక్రమము నుండి "తొలగిపోవాలని" మరియు "[ఆయన] నుండి [వారు] పొందిన బోధను" పాటించాలని ఆయన వారిని హెచ్చరించాడు. 10వ వచనములో ఆయన అన్నాడు, "మరియు మేము మీ యొద్ద ఉన్నప్పుడు - ఎవడైనను పనిచేయనొల్లని యెడల వాడు భోజనము చేయకూడదని మీకు ఆజ్ఞాపించితిమి గదా." 1 థెస్సలొనీకయులకు 4:11లో, "పరులజోలికి పోక, [వారి] సొంతకార్యములను జరుపుకొనుట యందును [వారి] చేతులతో పనిచేయుటయందును ఆశకలిగి యుండవలెను" అని పౌలు సంఘమునకు జ్ఞాపకం చేయుచున్నాడు. 2 థెస్సలొనీకయులకు 3:12, పౌలు ఇలాంటి హెచ్చరికనే పునరావృత్తం చేస్తున్నాడు, "అట్టివారు నెమ్మదిగా పని చేయుచు, సొంతముగా సంపాదించుకొనిన ఆహారము భుజింపవలెనని మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట వారిని అజ్ఞాపూర్వకముగా హెచ్చరించుచున్నాము."

శ్రద్ధ కలిగియుండుటకు సూటిగా ఇవ్వబడిన ఈ అజ్ఞాలతో పాటు, తనను పోలి నడుచుకోవాలని పౌలు సంఘము కోరుచున్నాడు (వచనములు 7-9; 1 కొరింథీ. 11:1తో పోల్చండి). ఒక దర్జీవాడు ఒక క్రమము నుండి వస్త్రమును కుట్టునట్లు, థెస్సలొనీకయ సంఘము వారు తన క్రమములో జీవించాలని పౌలు కోరాడు. పౌలు వారి మధ్య ఎలా జీవించాడు? ఇతరులకు "భారంగా" ఉండకుండా ఆయన కష్టపడి పని

చేశాడు (వ. 8). సంఘము నుండి సహాయం కోరుటకు ఆయనకు అధికారం ఉన్నప్పటికీ (1 కొరింథీ. 9:1-14), సంఘమునకు "మాదిరి"గా ఉండుటకు తన హక్కును విరమించుకున్నాడు (వ. 9). వారి ఆత్మీయ అవసరతలను తీర్చుటకు మరియు తన భారమును తానే మోయుటకు ఆయన కష్టపడి పని చేశాడు. అక్రమ మార్గములో ఉన్నవారు పౌలు జీవించిన మరియు బోధించిన మాదిరిని తిరస్కరించారు. వారు పౌలును గౌరవించలేదు మరియు ఆయనను పంపినవానిని పట్ల మరింత తక్కువ గౌరవమును చూపారు.

*అక్రమ జీవితమును గూర్చి దేవుని ఆజ్ఞలు.* "నెమ్మదిగా పని చేయుచు, సొంతముగా సంపాదించుకొనిన ఆహారము భుజింపవలెనని" పౌలు "అక్రమముగా" నడుచువారిని హెచ్చరించుచున్నాడు (వ. 12). వారు పరులజోలికి పోక వారి చేతులతో పనిచేయాలి. వారు తమ సొంత బాధ్యతను వారే తీసుకోవాలి, మరియు వారి జీవితాలలో క్రైస్తవ బోధలను పాటించాలి.

నమ్మకమైనవారితో, పౌలు ఇలా అన్నాడు, "సహోదరులారా, మీరైతే మేలుచేయుటలో విసుకవద్దు. ఈ పత్రిక మూలముగా మేము చెప్పిన మాటకు ఎవడైనను లోబడని యెడల అతనిని కనిపెట్టి, అతడు సిగ్గుపడు నిమిత్తము అతనితో సాంగత్యము చేయకుడి" (వచనములు 13, 14). ఈ హెచ్చరిక సంఘములో ఉన్న ప్రతి ఒక్కరికి ఇవ్వబడినది. వారు "విసిగిపోకూడదని" మరియు అక్రమమును సహించకూడదని, మరియు అక్రమమునకు సంఘము సరిగా స్పందించుటకు వాటిని "కనిపెట్టాలని" ఆయన వారిని ప్రోత్సహిస్తున్నాడు.

సరి చేయుటకు, గద్దించుటకు, లేక హెచ్చరించుటకు ప్రయత్నించువారి నేటి సమాజం నిరాకరిస్తుంది. అయితే, ఒక సహోదరుడు లేక సహోదరికి అవసరమైనప్పుడు వారిని హెచ్చరించుటకు కొలమానాలు బైబిల్ సూటిగా ఇస్తుంది. క్రమశిక్షణ దారి తప్పినవారికి మేలు కలిగిస్తుందిగాని, క్రమశిక్షణలో నడుపువారికి కాదని మనం జ్ఞాపకం ఉంచుకోవాలి.

ప్రేమ మరియు దయతో తోటి క్రైస్తవుని గద్దించాలని క్రొత్త నిబంధన చెబుతుంది. "అయినను అతనిని శత్రువుగా భావింపక సహోదరునిగా భావించి బుద్ధి చెప్పుడి," అని 2 థెస్సలొనీకయులకు 3:15 చెబుతుంది. అక్రమముగా నడుచుకొను సహోదరుని మొదట వ్యక్తిగతంగా గద్దించాలని, తరువాత ఒకరిద్దరు సాక్షుల మధ్య హెచ్చరించాలని, అయినను ఆ హెచ్చరికలు ప్రభావం చూపకపోతే, చివరికి విషయమును సంఘము మధ్యకు తీసుకొని వెళ్లాలని మత్తయి 18లో యేసు బోధించుచున్నాడు. ఒక వ్యక్తి పాపములో పట్టబడినప్పుడు, ఆ వ్యక్తిని "సాత్వీకమైన మనస్సుతో" మంచిదారికి తీసుకొనిరావలెనని గలతీ. 6:1 పౌలు వ్రాస్తున్నాడు.

ఆ వ్యక్తి మారుటకు నిరాకరిస్తే ఏమిటి? "అతనితో సాంగత్యము చేయకూడదని" (వ. 14) పౌలు చెబుతున్నాడు. దీనిని బహిరంగంగా ప్రకటించవచ్చు కూడా (1 కొరింథీ. 5:4, 5 చూడండి). తదుపరి హెచ్చరిక కొరకు మినహా అట్టి వ్యక్తితో

సాంగత్యమును పూర్తిగా ముగించుట దీనిలో భాగమైయుంది.

ఇట్టి కఠినమైన చర్యలు ఎందుకు తీసుకోవాలి? “ప్రభువైన యేసు దినమందు వాని ఆత్మ రక్షింపబడునట్లు” (1 కొరింథీ. 5:5) అట్టి “అక్రమ మార్గములో నడుచువానిని” రక్షించుట మొదటి ఉద్దేశము. ఆ వ్యక్తి ఒక సమయంలో కలిగియున్న సహవాసము యొక్క లోటును కనుగొని మారుమనస్సుతో సంఘములోనికి క్రీస్తు యొద్దకు మరలా తిరిగివస్తాడనే ఆశతో ఒక వ్యక్తి సంఘము నుండి బహిష్కరించబడతాడు. సంఘమును పరిశుద్ధంగా ఉంచుట రెండవ ఉద్దేశం. పౌలు వ్రాస్తున్నాడు, “పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయునని మీరెరుగరా?” (1 కొరింథీ. 5:6). గద్దించకుండా విడిచిపెట్టు చిన్న పాపం సంఘమంతటిని కలుషితం చేయగలదు.

సాంగత్యమును విరమించుకొనుటను ఒకరు నమ్మనియెడల ఏమిటి? ఈ బోధను వ్యతిరేకించుట యేసు మరియు ఆయన అపొస్తలుల ఆజ్ఞల కంటే ఒకనినొకడు పైవానిగా ఎంచుకొనుట. పౌలు యేసు యొక్క అధికారముతో వ్రాయుచున్నాడు, “సహోదరులారా, *మన ప్రభువైన యేసు క్రీస్తు పేరట* మీకు ఆజ్ఞాపించుచున్నాము” (వ. 6; వక్కాణము జతపరచబడెను). చాలా కొన్ని సంఘాలు మాత్రమే విరమించుటను అభ్యసిస్తాయి, కాని లేఖనములో బోధ స్పష్టముగా ఉంది. ఒక పాపి నిమిత్తము మరియు ప్రభువు సంఘము నిమిత్తము విధేయత గలిగిన సంఘము లేఖనాధారముగా తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుంది.

కోరహు దాతాను, మరియు అబీరాములను దేవుడు ప్రేమించలేదని మనం నమ్ముతామా? దేవుడు వారిని ప్రేమించాడు, కాని వారి తిరుగుబాటు మిగిలినవారికి కూడా ప్రాకే అవకాశం ఉంది కాబట్టి ఆయన వారిని నాశనం చేశాడు. క్రమశిక్షణ అనేది సంఘము మరియు పాపి యొక్క మేలు కొరకు. మనందరిని కోల్పోవుటకు బదులుగా ప్రతి సంఘములో కొందరు రక్షించబడాలని దేవుడు కోరుచున్నాడు. ఆయన వైపు శ్రద్ధ మర్యాదలు చూపుటకు మరియు ఆయన మాట వినుటకు దేవుడు మనకు సహాయం చేస్తాడు. EE

## అంతిమ ప్రబోధం (3:13-15)

చివరి మాటలు. అవి మనతో చాలా కాలం పాటు ఉంటాయి మరియు మనం ఇవ్వదగిన అత్యంత ప్రాముఖ్యమైన ఆలోచనలు. కాబట్టి వాటికి ప్రాముఖ్యత మరియు దీర్ఘ ఆయుువు ఉంది. ఈ ప్రియమైన థెస్సలొనీకయులకు పౌలు యొక్క చివరి మాటలు ఏమిటి?

*“మేలు చేయుటలో విసుకవద్దు.”* “విసిగిపోవద్దు” అంటే అర్థం “ఆశను కోల్పోవద్దు.” “మేలు చేయుట” అంటే అర్థం “మంచి పనులు చేయుట.” ప్రభువు రాకడ ఎంత ఆలస్యమైనప్పటికీ, మరియు ఇతరులు ఎంత అక్రమము చేసినప్పటికీ, అత్యునత స్థాయిలో జీవించుట మనం కొనసాగించాలి.

*"అవిధేయులు కావద్దు."* తాను వ్రాసిన పత్రిక ఆత్మ ద్వారా ప్రేరేపించబడినదని పౌలు గుర్తిస్తున్నాడు. వారు దానికి విధేయులు కావాలి. కాబట్టి, "నేను మీకు ఆజ్ఞాపించిన దానిని నిశ్చయముగా చేయుడి" అని ఆయన వారికి చెబుతున్నాడు.

*"ఒకనినొకడు బలమైన ప్రేమతో ప్రేమించుడి."* ఎవడైనను తన ఆజ్ఞలకు లోబడనియెడల, వారితో ఎలా వ్యవహరించాలో పౌలు సంఘమునకు చెబుతున్నాడు. ఆయన హెచ్చరికలు మూడింతలుగా ఉన్నాయి. (1) అవిధేయుని కనిపెట్టాలి (వ. 14). "కనిపెట్టుట" అను క్రియ యొక్క అర్థము నిర్ధారించునట్లు ఒక దానిని గుర్తించుట. సంఘము అతనిని నిరాకరణతో గుర్తించాలి. (2) ఈ ఆజ్ఞలను పాటించనివానితో విశ్వాసులు సాంగత్యము చేయకూడదు (వ. 14). గ్రీకు భాషలో ఈ పదం యొక్క అక్షరార్థము "నిన్ను నీవు వానితో కలుపుకొనవద్దు." (3) పాపము చేయు సహోదరుని హెచ్చరించాలి. "అతనిని సత్యమునకు నడిపించుట" ఈ క్రియ యొక్క అర్థము. ఈ మూడు హెచ్చరికలను కలిపినప్పుడు, స్థిరమైన ప్రేమకు స్పష్టమైన పరిభాష మనకు లభిస్తుంది.

క్రీస్తు కొరకు జీవించుట కొరకు పౌలు యొక్క ప్రణాళిక ఏమిటి? దేవుని వాక్యమునకు అవిధేయులు కావద్దు, తప్పు చేయువారిని సరి చేయు ప్రేమతో ఒకరినొకరు ప్రేమించుకొనుడి, మరియు మేలు చేయుటలో మరియు మేలు చేయుచు జీవించుటలో విసుకవద్దు. EC

## ఆశీర్వాదం (3:16, 17)

ఆశీర్వాదం అనేది ఒక కూడిక యొక్క చివరి మాటలుగా పలుకుతారు. తన శ్రోతలను పంపివేయుటకు మరియు వారితో ఆయన సమయమును ముగించుటకు పౌలు ఉపయోగించిన మాటలివి.

ఈ పత్రికలో ఇప్పటి వరకు ఒక శాస్త్రి పౌలు చెప్పిన మాటలను ఆయన కొరకు వ్రాశాడు. ఇప్పుడు ఆయన కలము తీసుకొని ముగింపును స్వయంగా వ్రాస్తున్నాడు. ఈ చివరి సంతకము ప్రతి పత్రికలో తన గురుతు అని ఆయన చెప్పాడు.

*"మీకు సమాధానం కలుగునుగాక."* వారితో నిరంతరం ("ఎల్లప్పుడూ") నిలిచియుండు మరియు మారుతున్న పరిస్థితుల ("అన్ని విధాలుగా") ద్వారా మారని సమాధానం వారికి కలగాలని ఆయన ప్రార్థించుచున్నాడు. ప్రభువు సన్నిధి వలన అది వారి హృదయాలలో ఉన్నది అని ఆయన ప్రార్థించాడు ("ప్రభువు మీకందరికి తోడైయుండును గాక").

*"ఆయన కృప మీకు తోడుగా ఉండునుగాక."* ప్రభువు కృప అనగా క్షమాపణ మరియు రక్షణ.

*"ప్రభువు మీకు తోడైయుండునుగాక."* దేవుని సన్నిధి అనగా సహవాసం, భద్రత, మరియు ఉద్దేశం. మనం ఆయన చిత్తమును చేయుచున్నామని మరియు ఆయన పనులను చేయుచున్నామని ఆయన సన్నిధి చెబుతుంది.

ఈ కోరిక నెరవేరుటకు ఆత్మీయ పూర్ణత మరియు ఐశ్వర్యం కావాలి. కృప మన పాపములను కప్పి మనలను దేవునితో సరైన అనుబంధములోనికి నడిపిస్తుంది. సమాధానం మన హృదయములను దేవుని ఎదుట నెమ్మదిగా ఉంచుతుంది. మన జీవితములో యేసు యొక్క సన్నిధి అనుదినము మనకు ఒక ఉద్దేశమును ఇస్తుంది. పౌలు తన పాఠకుల కొరకు మేలైనదాని కొరకు ఉత్తమమైనదాని కొరకు వెదకుచున్నాడు. EC

## నిజమైన సమాధానము (3:16, 17)

పౌలు సమాధానమును గూర్చి మాట్లాడినప్పుడు, అతడు ఆత్మ మరియు మనస్సు యొక్క నెమ్మదిని గూర్చి మాట్లాడాడు. అతడు దేవునితో సరిగా ఉండి దేవునిలో విశ్రాంతిని కాపుదలను అనుభవిస్తున్నాడు కాబట్టి ఈ సమాధానము దేవుని ఎదుట ఒక వ్యక్తి కలిగియున్న ప్రశాంతతను సూచిస్తుంది. ఈ నిజమైన సమాధానమునకు అనేక భాగములు ఉన్నాయి.

*దైవిక స్వభావం.* కేవలం దేవుడు మాత్రమే ఈ శాంతిని ఇవ్వగలడు. ప్రభువు మనలను క్షమించి మనలను మనం మరియు ఇతరులను క్షమించుటకు ఆయన మనలను ప్రోత్సహిస్తాడు.

*స్థిరమైన నాణ్యత.* మనం అన్ని రకముల రోజులను ఎదుర్కొంటాము - సంతోషకరమైన దినములు, దుఖ దినములు, సామాన్య దినములు. ఈ సమాధానం వాటి స్వభావమునకు మించి అన్ని రోజులకు చెందినది.

*"సంబంధంలేని" సన్నిధి.* జీవితం మనలను పలు విధములైన పరిస్థితులోనికి నడిపిస్తుంది. ఈ పరిసరాలు విషపూరితముగా మరియు భయంకరముగా ఉండవచ్చు. మన పరిసరాలు ఎలా ఉన్నా దేవుని శాంతి మనలో నిలిచియుంటుంది.

చాలా సందర్భాలలో, లోకములో సమాధానం తప్ప అన్ని ఉన్నాయి. డబ్బు కొనదగిన వస్తువులన్నీ, స్నేహితులు ఇవ్వదగినవన్ని, మరియు కుటుంబము ఇవ్వగలిగినవన్ని ఉన్నాయిగాని నిజమైన సమాధానము లేదు. సమాధానము కొరకు ఆశ మన అంతరంగము నుండి వస్తుంది; ఎవరు దానిని చూడలేరు, కాని మనమంతా దానిని అనుభవించవచ్చు. శాంతి కొరకు మనకున్న అవసరతను గుర్తించి ప్రభువు దానిని ఏ విధంగా సమకూర్చుతాడో చూడలేనప్పుడు, మన గొప్ప లోతైన వ్యక్తిగత ఆశలలోనికి నడిపించు దారిని మనం చూడలేకుండా ఉన్నామని గ్రహించాలి.

తన కృప మరియు సన్నిధిని ఇచ్చుట ద్వారా సమాధానకర్తయైన దేవుడు మనకు సమాధానమును కలుగజేయునుగాక. EC

## దేవుని కొరకు పనివారు (3:6-17)

చాలా మందికి పని ఒక అవసరత. మన అనుదిన అవసరతలు తీర్చుకొనుటకు పని చెయ్యాలి. క్రొత్త నిబంధన పత్రికలు క్రైస్తవులను "పనివారు," "పరిచారకులు,"

"దాసులు." "బానిసలు" లేక "సత్రియులు" చేయువారు అని వివరిస్తుంది. క్రీస్తు ద్వారా మనం దేవుని పరిచారకులము అనేది క్రొత్త నిబంధన బోధ యొక్క ముఖ్య దృష్టి. మన పనిని గూర్చి థెస్సలొనీకయులకు ఇవ్వబడిన సందేశము నుండి మనం ఏమి నేర్చుకొనుచున్నాము? ఆయన పనివారిగా ఉండుటలో మనకు సహాయం చేయునట్లు మనం ఏమి తెలుసుకోవాలని దేవుడు కోరుతున్నాడు?

*పని దైవిక కార్యము* (3:6-9). వారి నూతన జీవన శైలిలో భాగంగా పని పట్ల దైవిక భావమును అలవరచుకోవాలని థెస్సలొనీకయలో ఉన్న నూతన క్రైస్తవులకు హెచ్చరించబడినది. పరలోకమందున్న వారి నూతన యజమానిని సేవిస్తుండగా దేవుని యొక్క ఈ నూతన పరిచారకులకు అనుదిన పని ముఖ్యమైన భాగ్యంగా మరియు బాధ్యతగా మారింది.

మొదటిగా, బోధ ద్వారా వారు పని యొక్క ప్రాముఖ్యతను నేర్చుకున్నారు. ". . . మీరు పరులజోలికి పోక, మీ సొంతకార్యములను జరుపుకొనుట యందును మీ చేతులతో పనిచేయుటయందును ఆశకలిగి యుండవలెననియు, మిమ్మును హెచ్చరించుచున్నాము" (1 థెస్స. 4:11) అని పౌలు వారికి చెప్పాడు. కేవలం దేవాలయములో లేక ప్రత్యేక పరిశుద్ధ దినములలో మాత్రమేగాక, వారు పని చేసిన ప్రతి చోట ప్రతి రోజు వారు దేవుని సేవించవచ్చు.

దేవుని కొరకు పని చేయుట ఆజ్ఞాపించబడింది గాని, సర్వలోకమునకు ప్రభువు యొక్క ఉద్యోగులగుటలో ఉన్న గౌరవమును దేవుని కుటుంబములో ఉండుటలోని గొప్ప ఆశీర్వాదముగా భావించాలి. మనలను సంపూర్ణంగా ఎరిగిన మరియు ప్రేమించుచున్న యజమాని మనకు ఉన్నాడు. పని ఒక అవసరతేగాని, అది దేవుడిచ్చిన ఆశీర్వాదము కూడా!

రెండవదిగా, థెస్సలొనీకయులు ఉదాహరణ ద్వారా పని యొక్క ప్రాముఖ్యతను నేర్చుకున్నారు (3:7-9). ఈ బోధకులు వాస్తవానికి రెండు పనులు చేస్తున్నారు. ఒకటి తమ జీవనం కొరకు వారి చేతులతో వారు చేయుచున్న పని. రెండవది, జీతం లేకుండా, ఆత్మీయ అభివృద్ధి కొరకు ఈ నూతన క్రైస్తవులను "హెచ్చరించు, ధైర్యపరచు మరియు సాక్ష్యమిచ్చు" పని (1 థెస్స. 2:11). ఈ పనులలో ఒక దానిని చేయుటకు వారికి దేవుడిచ్చిన హక్కు ఉంది; కాని వారు రెండు చేశారు, తద్వారా నూతన క్రైస్తవులకు వారి అనుదిన జీవితాలలో దేవుని పరిచారకులుగా ఉండునట్లు తమ పని వారికి బోధిస్తుందని కోరారు. దేవుని కొరకు పనివానిగా ఉండుము!

*కొందరు పని చేయరు* (3:10-12). అందరికి పనిని గూర్చి మంచి ఆలోచన లేదు. కొందరు దానిని "చెడుగా" భావిస్తారు; మరికొందరు దానిని తప్పించుకొంటారు. కొందరు పరుల కష్టముతో జీవించుటను గూర్చి గొప్పలు చెప్పుకుంటారు. సోమరితనం మరియు పరులజోలికి పోవుట కేవలం నేటి సమస్య మాత్రమే కాదు, అది మొదటి శతాబ్దంలోని థెస్సలొనీకయ సంఘములో కూడా ఒక సమస్యగా ఉంది. 2 థెస్సలొనీకయలో వివరించబడిన సోమరి "అక్రమమైనవైనిగా" లేక "క్రమశిక్షణ

లేనివానిగా" పరిగణించబడ్డాడు (3:6, 7, 11). వీరు సోమరివారై, తప్పు మాదిరిని ఇచ్చుచున్నారు. దేవుని ఆజ్ఞల వెలుగులో అట్టి సోమరితనము పాపము.

అయితే, ఇంతకంటే పెద్ద సమస్య ఉంది. ఈ సోమరి ప్రజలు సంఘము యొక్క మాదిరిని మాత్రమే చెరుపుట లేదుగాని, వారు పరుల విషయాలలో కూడా కలిపించుకొనుచున్నారు. వారి సొంత కార్యములు జరుపుకొనుట యందును వారి చేతులతో పని చేయుట యందును దృష్టి పెట్టాలని నూతన క్రైస్తవులకు బోధించబడెను (1 థెస్స. 4:11), కాని ఈ సోమరులు ఏ పని చేయకుండా ఉన్నారు. అక్షరార్థంగా, వారు "పని చేయుట లేదుగాని, అటు ఇటు తిరుగుచున్నారు." వారు ఇతరుల పనిని తమ పనిగా మలచారు; ఇతరులు చేయుచున్న సత్క్రియలలో వారు జోక్యం చేసుకొనుచున్నారు.

అదే విధంగా, నేడు పని చేయని ప్రజలు కూడా సోమరులై, ఇతరుల పనులలో జోక్యం చేసుకొనుచున్నారు. ఇది కూడా సోమరితనము వంటి పాపమే.

మన పని దేవుని పనియై ఉండాలి! క్రైస్తవులుగా మారిన బానిసలను పౌలు ఈ విధంగా హెచ్చరించుచున్నాడు, "మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మన స్ఫూర్తిగా చేయుడి, మీరు ప్రభువైన క్రీస్తునకు దాసులైయున్నారు" (కొలొస్స. 3:23).

*పని చేయనివారిని బహిష్కరించాలి* (3:13-15). సంఘములో సభ్యులు పని చేయుటకు నిరాకరించిన యెడల ఏమి చెయ్యాలి? బైబిల్ జవాబు చాలా సులువైనది: "ఎవడైనను పని చేయ నొల్లని యెడల వాడు భోజనము చేయకూడదు" (3:10). సోమరులకు మనం ఆహారం పెట్టకూడదు; అట్టి సహోదరులకు "దూరంగా ఉండి" వారితో సాంగత్యము చేయకూడదు (3:6, 14)! వారితో స్నేహం చేయకూడదు! వారిని మన సహవాసంలో చేర్చుకొనకూడదు లేక మన ఆహారమును వారికి ఇవ్వకూడదు! ఈ విషయం మీద ఇది దేవుని సందేశం.

సోమరులతో ఈ విధంగా వ్యవహరించుట కఠినముగానే ఉంటుందిగాని, వారిని ఆకలితో అలమటింపజేయాలనేది ఇక్కడ ఉద్దేశం కాదు. ఇది వారు దేవుని వలె మరియు ఆయన పిల్లల వలె వ్యవహరించుట లేదని, మరియు ఆయన జీవన మార్గము నుండి తప్పిపోయారని వారికి తెలియజేయుటకు మాత్రమే. ఈ విధంగా వ్యవహరించుచున్నప్పుడు వారిని నమ్మకమైన సహోదరి సహోదరులుగా పరిగణించుట అంగీకార యోగ్యము కాదు. వారి సోమరితనం ఎంత అవమానకరమైనదో వారు చూడాలి. బోధించుట ద్వారా, హెచ్చరించుట ద్వారా, మరియు మంచి మాదిరిని చూపుట ద్వారా అక్రమమైన సహోదరులు తన సొంత విషయములపై దృష్టి ఉంచి పని చేయుటకు తోటి క్రైస్తవులు సహాయం చేయవచ్చు.

దేవుని కుటుంబములో ఉండుట అనగా ఆయన క్రమశిక్షణలో పాలుపంచుకొనుట. సోమరులు ఈ క్రమశిక్షణను అంగీకరించని యెడల, వారు దేవుని మేలులను కోల్పోతారు. మన క్రియలు ఆ నిర్ణయమును అభ్యాసికంగా ప్రతిబింబించాలి; అప్పుడు

దారి తప్పినవారు పని యొక్క ప్రాముఖ్యతను మరియు దేవుని క్రమశిక్షణను వ్యతిరేకించుటలోని అపాయమును తెలుసుకుంటారు. వారు పశ్చాత్తాపపడుటకు నిర్ణయించుకొని, పరులజోలికి వెళ్లుట ఆపి, స్వయంగా పని చేయుటను ఆరంభించుట వారి చేతిలో ఉంది; కాని వారి స్వభావంలో ఉన్న అపాయమును గూర్చి వారికి ఎలాంటి సందేహం ఉండదు.

పని చేయనివారు వారి స్వభావాలు మరియు జీవితాలు మార్చుకొనుటకు మన సహాయం వారికి కావాలి. పనిని గూర్చి దేవుని చిత్తమును బోధించుట ద్వారా, మన సొంత పని ద్వారా మంచి మాదిరిని ఇచ్చుట ద్వారా, మరియు వారి అదైవిక స్వభావం ద్వారా కలుగు పరిణామాలను గూర్చి హెచ్చరించుట ద్వారా వారికి మనం సహాయం చేయవచ్చు.

*ముగింపు*. క్రైస్తవులకు, పనియంతా దేవుని పనే. ఇంటి దగ్గర మరియు పని చేయుచోట, మనం చేయు ప్రతి దానికి దేవుడు యజమాని, ఉద్యోగం ఇచ్చువాడు, మరియు నాయకుడు. అది దేవుని కొరకు చేయు దేవుని పని కాబట్టి అది ప్రత్యేకమైనది, పరిశుద్ధమైనది, మరియు పవిత్రమైనది. ఇది ప్రాముఖ్యమైనది. సత్క్రియలు చేయుట పరిపక్వ క్రైస్తవుని యొక్క గురుతు.

మన ఉద్యోగములో మనం మంచిగా పని చేయుట ద్వారా, మనం కేవలం దేవునికి విధేయులు మాత్రమే అగుటలేదుగాని అవసరతలు తీర్చుటలో సహాయం చేయుటకు మరియు దేవుని కొరకు ఫలబరితముగా ఉండుటకు మంచి మాదిరిని చూపుచున్నాము. మన సత్క్రియల ద్వారా మన యజమాని మహిమపొందుతాడు. అనుదినము ఆయన మార్గములో పని చేయుట ద్వారా మన యజమానిని గౌరవించి ఆయనను సేవించెదము! TP

---

సూచనలు

[1]C. F. Hogg and W. E. Vine, *The Epistles of Paul the Apostle to the Thessalonians* (Shreveport, La.: Lambert Publishing Co., 1977), 282. [2]Henry Alford, *The Greek Testament*, rev. Everett F. Harrison (Chicago: Moody Press, 1958), 3:295. [3]I. Howard Marshall, *1 and 2 Thessalonians*, The New Century Bible Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983), 215. [4]A. T. Robertson, *The Epistles of Paul*, vol. 4, *Word Pictures in the New Testament* (Nashville: Broadman Press, 1931), 57. [5]John Stott, *The Gospel and the End of Time* (Downer's Grove, Ill.: InterVarsity Press, 1991), 191. [6]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 148. [7]Robertson, 58. [8]David J. Williams, *1 and 2 Thessalonians*, New International Biblical Commentary: New Testament Series, vol. 12 (Peabody, Mass.: Hendrickson Publishers, 1992), 135-36. [9]Robertson, 58. [10]Leon Morris, *The First and Second*

*Epistles to the Thessalonians*, The New International Bible Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 253. “రొట్టె” మరియు “ఆహారము”నకు హెబ్రీ పదము ఒకటే: לֶ֫חֶם (*lechem*). చూడండి Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1972), 536-37.

[11]Hogg and Vine, 287. [12]Ibid., 288. [13]J. W. McGarvey and Philip Y. Pendleton, *Thessalonians, Corinthians, Galatians and Romans*, The Standard Bible Commentary (Cincinnati, Ohio: Standard Publishing Foundation, 1916), 46. [14]Marshall, 225. [15]Hogg and Vine, 290. [16]Robertson, 60. [17]చూడండి Morris, 258. [18]Marshall, 228. [19]Raymond C. Kelcy, *The Letters of Paul to the Thessalonians*, The Living Word Commentary, vol. 13 (Austin, Tex.: R. B. Sweet Co., 1968), 180. [20]Bauer, 148.

[21]Robertson, 58.